APBIL/26/A4072.

# గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 61 | జూలై 23 గురువారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి రండి.. ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం. బుధవారం చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు. ప్రధానితో చంద్రబాబు భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. 'అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు.

## జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి.. పోలీస్ కానిస్టేబుల్ మృతి..

జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఉగ్రవాదులు పోలీసులపై కాల్పులు జరిపిన ఘటనలో ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. సంఘటనకు సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు తెలిపిన వివరాల మేరకు.. బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో అనంత్‌నాగ్‌లోని లాల్‌చౌక్‌లో అమర్‌నాథ్ యాత్ర సెక్యూరిటీ డ్యూటీలో ఉన్న పోలీసులపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో హెడ్‌కానిస్టేబుల్ ఆశిఖ్ హుస్సేన్ ఖురేషీ తీవ్రంగా గాయపడ్డారు. తోటి పోలీసులు ఆయనను హుటాహుటిన అనంత్‌నాగ్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రికి తరలించారు. ఖురేషీని పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)' సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు అప్రమత్తం అయ్యాయి. దాడికి పాల్పడ్డ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి.

# ప్రధాని మోదీతో శరద్ పవార్, సుప్రియా సూలే భేటీ..



ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) అధినేత శరద్ పవార్, ఆయన కూతురు, పార్టీ ఎంపీ సుప్రియా సూలే బుధవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఈ భేటీతో మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ) భవిష్యత్తులో ఎన్డీఏకు మద్దతు ఇవ్వొచ్చనే ఊహాగానాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహిస్తున్న సమయంలోనే ఈ సమావేశం జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ భేటీలో ఏ అంశాలు చర్చించారనే విషయాన్ని ఇరు పక్షాలు అధికారికంగా వెల్లడించలేదు. కేంద్రం తీసుకువస్తున్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు ఎన్సీపీ (ఎస్పీ) కొన్ని షరతులతో కూడిన మద్దతు ఇవ్వొచ్చని వార్తలు వెలువడుతున్నాయి ఈ నేపథ్యంలో మోదీ-పవార్ భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పార్టీ ఎన్డీఏలో చేరుతున్నట్లు అధికారిక ప్రకటన ఏదీ లేదు. ఈ సమావేశం మర్యాదపూర్వక భేటీయా? లేక భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సంకేతమా? అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం రాజకీయ వర్గాలు ఈ భేటీపై ఆసక్తిగా చర్చిస్తున్నాయి.

# ఢిల్లీలో చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు దేశరాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా సీఎం ఢిల్లీ టూర్ ఆసక్తి రేపుతోంది. ప్రధానంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు ప్రచారం జరుగుతోంది. నీట్ పేపరు లీక్‌పై విపక్షాలు నిరసనలు ఉద్రిక్తంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకువస్తున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. ఇప్పటికే ఒకసారి విపక్షాల వ్యతిరేకతతో వీగిపోయిన ఈ బిల్లులను ఈ సారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదం లభించేలా చూడాలని కేంద్రం భావిస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా ఢిల్లీకి పిలిపించినట్లు చెబుతున్నారు.~శ్రీంశీ =ఘుం – మెదడు ఆరోగ్యం కీలకం... జీవనశైలితో పెరుగుతున్న ప్రమాదాలు గత ఏప్రిల్‌లో నిర్వహించిన పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 2/3 వంతు మెజార్టీ లేక మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులు వీగిపోయిన విషయం తెలిసిందే. అయితే ఆ సమావేశాల అనంతరం జాతీయస్థాయిలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలతో కేంద్రం లోక్ సభలో 2/3 వంతు మెజార్టీకి చేరువ అయిందని అంటున్నారు. అయితే ఈ మ్యాజిక్ మార్కును చేరుకోడానికి కేంద్రానికి ఇంకా 11 మంది సభ్యులు అవసరం అవుతారని చెబుతున్నారు. కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్న వైసీపీకి చెందిన 4 ఎంపీలు బిల్లులకు సానుకూలంగా ఉన్నప్పటికీ ఇంకా ఏడుగురి మద్దతు అవసరం ఉందని అంటున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం మద్దతు ఇస్తున్న వారు వైఖరి మార్చుకోకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే అంటున్నారు. ఈ పరిస్థితుల్లో దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకోవాలని కేంద్రం భావిస్తోందని చెబుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సేవలు, అనుభవం ఉపయోగపడుతుందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా భావిస్తున్నారని సమాచారం.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం విషయంలో విపక్షంలోని కొన్ని పార్టీలు సానుకూలంగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో జనాభా ఆధారంగా కాకుండా ప్రస్తుతం ఉన్న ఎంపీ సీట్లు ఆధారంగా 50 శాతం పెంచేలా బిల్లు రూపొందిస్తే ఆమోదించే విషయంలో విపక్షంలోని కొన్ని పార్టీలు సానుకూలంగా ఉన్నాయని అంటున్నారు. దీంతో కేంద్రం వైఖరిని వివరించి విపక్షాలను ఒప్పించే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్నారని చెబుతున్నారు. ఈ విషయమై సమాజ్ వాది, శరద్ పవార్ ఎన్సీపీతో చర్చించాలని కేంద్ర పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరినట్లు ప్రచారం జరుగుతోంది. కేంద్ర పెద్దల పిలుపుతో బుధవారం ఉదయమే ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఉదయం తిరిగి అమరావతికి వెళతారని చెబుతున్నారు.~శ్రీంశీ =ఘుం – ఆస్ట్రేలియాలో తెలుగువాడి ధైర్యానికి అరుదైన పురస్కారం.. మరోవైపు ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇక వచ్చేనెల 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధాని మోదీని ఆహ్వానించనున్నారని చెబుతున్నారు. అదేవిధంగా హోంమంత్రి అమిత్ షాతోనూ భేటీ అవుతారని సమాచారం. ఈ ఇద్దరితో భేటీలో త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణ, గవర్నర్ల నియామకంపైనా చర్చించే అవకాశం ఉందని అంటున్నారు. రాష్ట్రానికి మరో మంత్రి పదవి కేటాయించడంతోపాటు అదనంగా గవర్నర్ పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలను సీఎం చంద్రబాబు కోరనున్నారని చెబుతున్నారు. ఇక ప్రధాని, హోంమంత్రితోపాటు పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలుస్తారని అంటున్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సీఆర్ పాటిల్, మనోహర్ లాల్ కట్టర్ తో సీఎం అపాయింట్మెంట్ ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కారీ, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తోనూ సీఎం భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

# డేవిడ్ వార్నర్‌ను దోషిగా తేల్చిన కోర్టు

ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ డేవిడ్ వార్నర్‌కు షాక్ తగిలింది. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో సిడ్నీ న్యాయస్థానం అతడిని దోషిగా తేల్చింది. వచ్చే నెల 18న శిక్ష ఖరారు చేయనున్నట్లు తెలిపింది. గరిష్ఠంగా 9 నెలల జైలు శిక్ష పడనున్నట్లు తెలుస్తోంది. గత ఏప్రిల్‌లో మద్యం తాగి వాహనం నడిపిన కేసులో సిడ్నీ పోలీసులు వార్నర్‌ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బెయిల్‌పై అతడు బయటికి వచ్చాడు. తాజాగా ఈ కేసును బుధవారం సిడ్నీ న్యాయస్థానం విచారించింది. బిగ్ బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తోన్న వార్నర్ కోర్టుకు నేరుగా హాజరు కాలేకపోయాడు. దీంతో వార్నర్ తన తప్పును అంగీకరించినట్లు అతడి తరపు న్యాయవాది కోర్టుకు తెలిపాడు. వాదనలు విన్న న్యాయస్థానం శిక్ష ఖరారు చేయనున్నట్లు తెలిపింది. ఏప్రిల్ 5న సిడ్నీలోని మరౌబ్రా ప్రాంతంలో పోలీసులు ర్యాండమ్ బ్రీత్ టెస్టింగ్ నిర్వహించారు. అది గమనించిన వార్నర్ తన వాహనాన్ని ఆపి పక్కనే పార్క్ చేశాడు. అనుమానం వచ్చిన పోలీసులు బ్రీత్ అనలైజర్‌తో అతడిని టెస్టు చేశారు. చట్టబద్ధంగా అనుమతించిన పరిమితికి కంటే అతడు రెండింతలకు పైగా మద్యం తాగినట్లు తేలడంతో అరెస్టు చేశారు. ఈ కేసులో శిక్షను ఆగస్టు 18న కోర్టు ఖరారు చేయనుంది. న్యూసౌత్ వేల్స్ చట్టాల ప్రకారం తొలిసారి డ్రైవింగ్ కేసులో దోషిగా తేలితే గరిష్ఠంగా తొమ్మిది




నెలల జైలు శిక్ష, 2,200 ఆస్ట్రేలియన్ డాలర్ల వరకు జరిమానా, ఆరు నుంచి 12 నెలల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉంది. వార్నర్ దోషిగా తేలడంతో సిడ్నీ థండర్ కెప్టెన్‌గా అతడి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. రోడ్డు భద్రతపై న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వంతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రికెట్ ఎన్‌ఎస్‌డబ్ల్యూ ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తోంది. 'ఈ ఆరోపణలు ఆందోళనకరమైనవి. మద్యం తాగి డ్రైవింగ్ చేయడాన్ని మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించము' అని క్రికెట్ ఎన్‌ఎస్‌డబ్ల్యూ చీఫ్ ఎగ్జిక్యూటివ్ లీ జెర్మన్ స్పష్టం చేశారు. ఇప్పటికే 2018 కేప్‌టౌన్ బాల్ టాంపరింగ్ వివాదం కారణంగా నాయకత్వ బాధ్యతలపై వార్నర్ జీవితకాల నిషేధాన్ని ఎదుర్కొన్నాడు. అయితే విచారణ అనంతరం 2024లో ఆ నిషేధాన్ని ఎత్తేశారు. అలాంటి సమయంలో మరో క్రమశిక్షణా ఉల్లంఘన వెలుగులోకి రావడంతో అతని కెప్టెన్సీ కొనసాగుతుందా లేదా అన్నది సందేహంగా మారింది. ఆగస్టు 18న కోర్టు తీర్పు వెలువడిన అనంతరం క్రికెట్ ఎన్‌ఎస్‌డబ్ల్యూ, సిడ్నీ థండర్ యాజమాన్యం వార్నర్ కెప్టెన్సీపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# జామర్లు పెట్టినా పని చేసే సీక్రెట్ యాప్‌లతో చాటింగ్

### సంసద్ ఛలో' హింసలో వెలుగులోకి సంచలన విషయాలు



దేశ రాజధాని ఢిల్లీలో రణరంగం సృష్టించిన కాక్రోచ్ జనతా పార్టీ 'సంసద్ ఛలో' ఆందోళన ఘటనపై ఢిల్లీ పోలీసులు.. దర్యాప్తును తీవ్రతరం చేశారు. ఈక్రమంలోనే వారికి విస్తుపోయే విషయాలు తెలిశాయి. పోలీసులు నెట్‌వర్క్ సేవలను షట్‌డౌన్ చేసినా, జామర్లను పెట్టినా.. వీటిని తట్టుకునేలా నిరసనకారులు వాడిన సీక్రెట్ ఆఫ్‌లైన్ మెసేజింగ్ యాప్‌లు, తీవ్రస్థాయి ఉద్వేగభరిత చాటింగ్‌లను పోలీసలు గుర్తించారు. ప్రాణ త్యాగం చేయండి, చనిపోతే ప్రభుత్వంపై ఒత్తిడి మరింత పెరుగుతుందంటూ చేసిన చాట్‌లు ఇప్పుడు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. పిటిఐ సేకరించిన గ్రూప్ సంభాషణల వివరాల ప్రకారం.. నిరసనకారులు ముందుగానే నెట్‌వర్క్ సమస్యలపై చర్చించుకున్నారు. "ఆందోళన స్థలానికి చేరుకున్నాక మీ ఫోన్లలో నెట్‌వర్క్ రాకపోవచ్చు. పోలీసులు గతంలో లాగే నెట్‌వర్క్ జామర్లు వాడే అవకాశం ఉంది. కానీ మన గ్రూప్‌తో అనుసంధానమై ఉండటం చాలా ముఖ్యం" అని ఒక సందేశంలో ఉంది. దీనికి పరిష్కారంగానే బ్లూటూత్ సిగ్నల్స్ ఆధారంగా ఇంటర్నెట్ లేకుండానే పని చేసే ప్రత్యేక అప్లికేషన్ల లింక్‌లను గ్రూప్‌లలో పంచుకున్నారు. నిరసన స్థలంలోకి అడుగు పెట్టే ముందే ప్రతి ఒక్కరూ ఒకే రకమైన యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, కనెక్ట్ అయి ఉండాలని సూచనలు ఇచ్చుకున్నారు. ప్రాణ త్యాగాలు చేసేందుకైనా సిద్ధపడమంటూ..!

ఈ చాట్‌లలో కేవలం కమ్యూనికేషన్ ప్లానింగ్ మాత్రమే కాకుండా తీవ్రమైన రాజకీయ వ్యాఖ్యలు, ఉద్రేకపూరితమైన పిలుపులు కూడా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఆందోళన ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాణాలైనా త్యాగం చేయాలనే రీతిలో మెసేజ్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. "ప్రాణాలు అర్పించడానికి సిద్ధపడే వారు ఇది వినండి.. మీ త్యాగాన్ని రాబోయే తరాలు, భవిష్యత్ పిల్లలు గుర్తుంచుకుంటారు" అని ఒక సందేశంలో పేర్కొనగా.. "ఎవరైనా చనిపోతే ప్రభుత్వంపై మరింత తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది" అని మరొకరు రాసుకొచ్చారు. ఈ చాటింగ్‌లు నిరసనకారుల వ్యక్తిగత అభిప్రాయాలా లేదా హింసను ప్రేరేపించేందుకు పక్కా ప్రణాళికతో చేసిన కుట్రలో భాగమా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ విజువల్స్, మొబైల్ వీడియోలు, లభ్యమైన డిజిటల్ ఆధారాలను నిపుణులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సందేశాల మూలం, నిజాయితీని ధృవీకరించేందుకు సైబర్ బృందాలు ఫోరెన్సిక్ తనిఖీలు చేపడుతున్నాయి. అన్ని ఆధారాలను సాంకేతికంగా నిరూపించిన తర్వాతే తదుపరి చట్టపరమైన చర్యలు ఉంటాయని ఢిల్లీ పోలీస్ వర్గాలు స్పష్టం చేశాయి.

# కోవిడ్-19 అలారం.. దేశవ్యాప్తంగా 339 కేసులు

### ఏపీలో నలుగురు మృతి

దేశంలో కోవిడ్ మహమ్మారి మళ్లీ సైరన్ మోగించింది. గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా 339 కేసులు నమోదయ్యాయి. కేరళలో అత్యధికంగా 115 కేసులు నమోదు అవగా, కర్ణాటకలో 64, మహారాష్ట్రలో 43, తమిళనాడులో 39, అండమాన్, ఢిల్లీ, రాజస్థానల్లో సుమారుగా 20 కేసులు వెలుగు చూశాయి. ఇక ఏపీలో ప్రస్తుతానికి 12 మందికి కరోనా పాజిటివ్ గా నిర్ధారించారు. అయితే ఈ వ్యాధి లక్షణాలతో నలుగురు మరణించడంతో తీవ్ర భయాందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతానికి కేసులు అదుపులో ఉన్నాయని, భయపడాల్సిన అవసరమేమీ లేదని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ భరోసా ఇచ్చింది. జీవనశైలితో పెరుగుతున్న ప్రమాదాలు రాష్ట్రంలో కోవిడ్-19 కేసులు మళ్లీ వెలుగుచూడటం, నలుగురు మృతి చెందారన్న వార్తలపై ప్రజలు ఆందోళన చేస్తున్నారు. జూన్ 26 – జులై 16 మధ్య కాలంలో రాష్ట్రంలో మొత్తం 12 పాజిటివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండియన్ అధికారికంగా ప్రకటించారు. కడప జిల్లాలో అత్యధికంగా 8 కేసులు నమోదు కాగా, గుంటూరులో 2, విశాఖపట్నం, కాకినాడ జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు వెలుగుచూశాయి. ఇవన్నీ వేర్వేరు మండలాలు, ప్రాంతాల్లో నమోదైనవేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒకే చోట గుంపులుగా బయటపడలేదని, బాధితుల్లో ఇద్దరు గతంలో కోవిడ్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా మెలిగిన వారిగా గుర్తించారు. దీంతో భయపడాల్సిన అవసరం లేదని అధికారులు ధైర్యం చెబుతున్నారు. నలుగురు మృతి కోవిడ్ బారిన పడిన 12 మందిలో నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగించే అంశమే అయినప్పటికీ, దీనిపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరణించిన నలుగురిలో కడప జిల్లాకు చెందిన వారు ముగ్గురు, కాకినాడకు చెందిన వారు ఒకరు ఉన్నారు. వీరందరికీ కోవిడ్ సోకకముందే తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నాయని, ఆ కారణంగానే వారు మరణించారని వైద్య శాఖ పేర్కొంది. ప్రస్తుతం ముగ్గురు హోం ఐసోలేషన్‌లో ఉండగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మిగిలిన ముగ్గురు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని ప్రభుత్వం వెల్లడించింది. పుణెకు నమూనాలు.. వైరస్ జన్యు విశ్లేషణ



వైరస్ తీవ్రత, జన్యు స్వరూపాన్ని గుర్తించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జులై 9న 5 నమూనాలను పుణెలోని జాతీయ వైరాలజీ సంస్థకు పంపామని కమిషనర్ తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించిన 67 పరీక్షల్లో 11 పాజిటివ్‌గా తేలగా, కాకినాడకు చెందిన మరొకరికి తమిళనాడులోని వెల్లూరు సీఎంసీలో నిర్వహించిన పరీక్షలో వైరస్ నిర్ధారణ అయ్యింది. ప్రజలు ఆందోళన చెందవద్దు రాష్ట్రంలో పరిస్థితి అదుపులోనే ఉందని, ప్రజలు అనవసరంగా భయాందోళనలకు గురికావద్దని వైద్య ఆరోగ్య శాఖ సూచిస్తోంది. ఆసుపత్రులు, వైద్య సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశామని, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వైరస్ బారిన పడకుండా ఉండవచ్చని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

# ఎఐ తో జర భద్రం

మానవ మేధస్సు ఎంతో అభివృద్ధి చెందుతూ దేశం, ప్రపంచం పురోభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. అసలు రవాణా సౌకర్యమే లేని రోజుల నుండి భూమిపై మాత్రమే కాకుండా గాలిలో, నేలలో, నీటిలో, అన్నింట రవాణా సౌకర్యాలను మెరుగుపరచుకున్నాము. గ్రామ్‌ఫోన్ నుండి స్మార్ట్‌ఫోన్స్, ఐ ఫోన్స్‌లను వినియోగంలోనికి తెచ్చుకున్నాము. ఇక్కడే అసలు కథ మొదలైంది. ఈ స్మార్ట్ ఫోన్స్, ఐఫోన్స్‌లలో యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్స్ అంటూ చాలా రకాల ఫీచర్స్ అందుబాటులోనికి వచ్చాయి. అంతే కాకుండా ఛార్జీపీటీ, ఎఐ అనేవి కూడా ప్రస్తుతం రాజ్యమేలుతున్నాయి. అందుకు నిదర్శనమే ఇటీవల కాలంలో అమెరికాలో జనరల్ మోటర్స్‌కి చెందిన కంపెనీలో వెయ్యిమందికి పైగా ఉద్యోగులను వారి విధుల నుండి తొలగించి ఆ స్థానంలో 50 రోబోలను ప్రవేశపెట్టింది. ఆ రోబోట్లు వెహికల్ అసెంబ్లింగ్ యూనిట్‌లో మిగిలిన సిబ్బందితో కలిసి పనిచేస్తున్నాయి. ఎఐ వలన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను కూడా తొలగించే ప్రమాదం లేకపోలేదు. 20 మంది చేసే పని ఒక్క రోబో చేయగలుగుతుంది. అంటే పని సులభతరం అవుతుంది. కాని వేలమంది కార్మికులు, ఉపాధి కోల్పోతే వారి కుటుంబాలు వీధిన పడతాయి. సరిపడినంత ఆదాయం లేకపోవడం వలన నిత్యావసరాలకు సరిపడిన ఆదాయం రాక (లేక) వారు దొంగతనాలకు, దోపిడీలకు , మోసాలకు పాల్పడవచ్చు. విలువలకు తిలోదకాలిచ్చి, మానవ మనుగడను భ్రష్టు పట్టించి సమాజ ద్రోహులుగా, దేశ ద్రోహులుగా మారే ప్రమాదం లేకపోలేదు. అభివృద్ధి చెందడం తప్పు కాదు. మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఉత్పన్నం కారాదు. మానవులకు ఉపయోగపడే విద్య, జ్ఞానం ఉండాలే కాని వారి జీవన స్థితిగతులను తలక్రిందులు చేసే విజ్ఞానం అంత మంచిది కాదు. మనం స్కూలులో లెక్కల మాస్టారు చెప్పిన లెక్కలో ఒక వ్యక్తి ఒక పనిని 30 రోజులలో పూర్తి చేస్తే 10 మంది అదే పనిని ఎన్ని రోజులలో చేస్తారు అనే లెక్కల ప్రశ్నకు సమాధానం వ్రాసేవాళ్ళం. కాని నేడు అదే పరిస్థితి మనకు రోబోలకు మధ్య జరుగుతుంది. మనిషి జీవన స్థితిగతులకు అంతరాయం ఏర్పడి మానవ ఉనికిని కోల్పోయే పరిస్థితి రాకముందే మేధావులు మేల్కొనాలి. మేధావులు ఊహించిందే జరుగుతున్నప్పుడు దానికి అడ్డు కట్టవేయాల్సిన బాధ్యత కూడా మేధావులపైనే ఉంది. విజ్ఞానం వినోదాన్ని అందిస్తూనే చాపకింద నీరులా మనలను బానిసలుగా మారుస్తుంది. ఆ విషయం తెలిసినా కూడా అందులో నుండి బయటకు రాలేకపోతున్నాము. చిన్న పిల్లల నుండి పెద్దవారి వరకు అందరూ సెల్‌ఫోన్‌లకు బానిసలౌవుతున్నారు. చిన్న పిల్లలు సెల్ చూపిస్తేనే కాని భోజనం చేయడం లేదు. తల్లిదండ్రులు కూడా మా బాబు, పాప సెల్ చూపిస్తేనే భోజనం చేస్తుంది. సెల్ ఆన్ చేసి, గేమ్స్ ఆడుకుంటారు అని గొప్పగా చెబుతున్నారు. ఇటీవల ఒక టీచరు తన క్లాసులో అతిగా సెల్ వాడడం వలన కళ్ళు ఎలా పనిచేయకుండా పోయాయో అనేది ఒక నాటిక రూపంలో చూపించి, పిల్లలకు సెల్ ఇవ్వగా ఏ ఒక్క పిల్ల వాడు సెల్ తీసుకోలేదు సరికదా బలవంతంగా ఇచ్చిన వద్దు, వద్దు కళ్ళుపోతాయి అంటూ ఏడుస్తున్నారు. చిన్న పిల్లల కాబట్టి వారు వెంటనే రియాక్టు అయ్యారు. అన్నీ తెలిసిన పెద్దవారు మాత్రం అజ్ఞానంతో ప్రవర్తిస్తున్నారు. పిల్లలు సెల్ వద్దు అని అన్నట్లుగానే మనందరం కూడా ఎఐ లాంటివి వద్దు అని చెప్పాలి. వందమంది దోషులు తప్పించుకున్న ఫరవాలేదు కాని ఒక్క నిర్దోషికి కూడా శిక్షపడకూడదు అనేది న్యాయ సిద్ధాంతమైనట్లు ఎఐ ద్వారా వంద లాభాలు వున్న ఒక్క నష్టం అయినా ఎక్కువే అనే రీతిలో ఆలోచించాలి. 1000 మంది ఒక కంపెనీలో ఉద్యోగాలను కోల్పోతే వేల, లక్షల కంపెనీలలో కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోవలసి వస్తుంది. కొన్ని కోట్ల మందికి నష్టం వాటిల్లే ప్రమాదం వుంది. పరిస్థితి మరీ విషమించక ముందే మేధావులు తగు నిర్ణయాలు, జాగ్రత్తలు తీసుకోవాలసిన అవసరం ఎంతైనా వుంది.



– గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

## వర్షపు నీటిని సంరక్షించడంఅందరి బాధ్యత

**కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**
**ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలి**
**భూగర్భ జలాల పెంపుతోనే భావితరాలకు భద్రత**
**కాకినాడలో ఘనంగా "క్యాచ్ ది రైన్" అవగాహన ర్యాలీ**



కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వర్షపు నీటి సంరక్షణ లక్ష్యంగా కాకినాడ నగరంలో "క్యాచ్ ది రైన్" కార్యక్రమం కింద బుధవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాటర్ వర్క్స్ కార్యాలయం సమీపంలో (విజేత షోరూమ్ వద్ద) నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. నగరపాలక అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్షపు నీటి సంరక్షణపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ వర్షపు నీటిలో ప్రతి బొట్టు అమూల్యమైనదని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఈశాన్య మూలన ఇంకుడు గుంటలు (రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్స్) ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసే సమయంలో ఇంకుడు గుంటల నిర్మాణాన్ని తప్పనిసరి చేసేలా టౌన్ ప్లానింగ్ విభాగానికి ఆదేశాలు ఇస్తామన్నారు. కోస్తా తీర ప్రాంతాల్లోనూ భూగర్భ జలాలు పడిపోతున్నాయని, పచ్చదనం పెంపొందిస్తూ వర్షపు నీటిని సంరక్షించడం ద్వారానే భావితరాలకు తాగునీటి కొరత లేకుండా చూడగలమన్నారు. గురువారం రోజున మదర్ థెరిసా విగ్రహం వద్ద నుంచి "పచ్చదనం -- పరిశుభ్రత" అంశంపై మరో భారీ అవగాహన ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. "చేతులు కలుపుదాం... భూగర్భ జలాలను పెంచుదాం... ప్రతి నీటి బొట్టును సంరక్షించి భావితరాలకు అందిద్దాం ఈ సందర్భంగాసూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్.ఈ.) పి. వెంకట్రావు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపు నీటిని పొదుపు చేయడం చాలా అవసరమని చెప్పారు. కాకినాడ నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా అదనపు ట్యాంకు, సామర్లకోట వద్ద ఉన్న రెండు నిల్వ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపినట్లు స్పష్టం చేశారు.? ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కనకారావు, మాచరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ మరియు ఇతర ఇంజినీరింగ్ అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## జిజిహెచ్‌లో సదరం సహాయక కేంద్రం ఏర్పాటు

**సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి**



కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త : వికలాంగత్వ నిర్ధారణ పరీక్షల కోసం సదరం స్లాట్‌తో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కి వచ్చే దివ్యాంగుల సౌకర్యార్థం ఓపి బ్లాక్ మెట్ల వద్ద ప్రత్యేక సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సదరం నోడల్ ఆఫీసర్ డాక్టర్ వరప్రసాద్ తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ఆదేశాల మేరకు ఈ హెల్ప్ డెస్క్ నుఅందుబాటులోకితీసుకువచ్చారు. ఆయా కేటగిరీల కింద వచ్చిన దివ్యాంగులకు ఏయే ఓపి విభాగాలను సందర్శించాలో ఈ కేంద్రంలో డ్యూటీలో ఉండే మెడికల్ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్లుదిశానిర్దేశంచేస్తారు. దివ్యాంగులు ఎటువంటి గందరగోళం లేకుండా నేరుగా సంబంధిత ఓపి విభాగానికి వెళ్లి తమ దివ్యాంగత్వ సర్టిఫికెట్ల కోసం వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. ఈ సహాయక కేంద్రం పనితీరును డాక్టర్ మెహర్ కుమార్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు.

## మానవ హక్కులు రాజ్యాంగ విలువలు బిజెపి కబంధహస్తాల్లో నలిగిపోతున్నాయి




గోకవరం జూలై 22 జీఎస్బీ వార్త : ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర అరేయ్ మూడు రోజులుగా ఈ భారతదేశంలో జరిగినటువంటి పరీక్ష పేపర్ లీక్ అయినందుకు నిరసన తెలుపుతున్నటువంటి విద్యార్థులు భారత పార్లమెంట్ కి మా మర వినండి అని తెలియజేయడానికి పార్లమెంట్ మార్చుకు పిలిపిస్తే విద్యార్థులపై అమానుశంగా రాక్షసంగా లాటి చాట్ చేసి రాళ్లతో కొట్టి టి ఆర్ గ్లాస్ ప్రయోగించి ఆడపిల్లలని కూడా చూడకుండా ఎంత దారుణంగా కొట్టి తలలు పగలగొట్టి ఆడపిల్లల బట్టలు చింపినటువంటి ఈ భారత దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ఈ భారత దేశ పౌరులు కష్టపడి చదువుకుని నీట్ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది అమాయక విద్యార్థుల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే దానికి బాధ్యత వహించవలసిన ప్రభుత్వం విద్యార్థులను విద్యార్థుల యొక్క దారుణంగా త్వరలో పగలగొట్టడం రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన మోడీ ప్రభుత్వం బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని ఎవరైతే విద్యా శాఖ మంత్రి ఉన్నారు ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయించి చనిపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని దీని గురించి పార్లమెంట్లో చర్చ జరగాలని అడిగినటువంటి భారతదేశ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారి ప్రశ్నకు సమాధానం చెప్పలేక పార్లమెంట్ నుంచి దొడ్డి దారిన పారిపోయిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇంటి దగ్గరికి వెళ్లి దేశ విద్యార్థులు తరఫున వారికి జరిగిన అన్యాయం తరుపున నిరసన తెలుపుతున్నటువంటి రాహుల్ గాంధీ గారిని ప్రియాంక గాంధీ గారిని అరెస్టు చేయటం ఈ దేశం ప్రజాస్వామ్యాన్ని మానవహక్కులని అణిచివేయటమేనని వెంటనే పార్లమెంట్లో నీట్ పేపర్ లీక్ పైన 20వ తారీకున జరిగినటువంటి విద్యార్థులపై దాడిని రాహుల్ గాంధీ చేసిన డిమాండ్లను పార్లమెంట్లో చర్చించి యొక్క బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని భారతదేశపు యువతకు న్యాయం చేయాలని లేనిపక్షంలో భారతదేశ ప్రజలందరూ కలిపి ఈ బిజెపి ప్రభుత్వానికి ఈ నిరంకుశ పాలనకి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని వెంటనే సమస్యను పరిష్కరించి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను మానవ హక్కులను కాపాడాలని ఈ బిజెపి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం తరఫున కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను కొండా శ్రీను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి కాకినాడ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండ శ్రీను డిమాండ్ చేశారు

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి

రాజమహేంద్రవరంజులై 22 జి ఎస్ బి వార్త : హక్కుల పరిరక్షణకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ అవసరమని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి ఎ.వి.ఎస్.సూర్యనారాయణరాజు సూచించారు రాజమహేంద్రవరం. నగరంలోని 'బాలల సంరక్షణ అంశాలు–బాల న్యాయ వ్యవస్థ అమలుపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ.. బాలల సంరక్షణకు అన్ని శాఖల అధి కారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు వసతి గృహాల్లో రాత్రి బస తప్పనిసరన్నారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం తదితరాలను బాలలకు అందించ డానికి ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాయని, వీటి ప్రయోజనాలు ప్రతి చిన్నారికి చేరేలా చూడాలన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతల అంశా లను బోధించాలని సూచించారు.

చరవాణుల వినియోగంపై అప్రమత్తం: చ రవాణుల వినియోగం వల్ల పిల్లలు మంచి విషయాల కంటే చెడు ప్రభావాలకు గురయ్యే ప్రమాదం ఉన్న క్రమంలో తల్లిదండ్రులు ఉపా ధ్యాయులు, అధికారులు అప్రమత్తంగా ఉండా లని సూర్యనారాయణరాజు సూచించారు. బాలలపై వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేయా లన్నారు. అలాగే .. బాలలు దేశ సంపదన్నారు. వీరిని భవిష్యత్తు మానవ వనరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, వి. గాంధీబాబు మాట్లా డుతూ.. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చిన పిల్లలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని చెప్పారు. వసతి గృహాల నుంచి విద్యార్థులను బయటకు పంపే సమయంలో భద్రతా చర్యలు పాటిస్తున్నారా? అని ఆరా తీశారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం, , సీడబ్ల్యూ ?యసీ సభ్యురాలు రాధా మాధవి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ధనలక్ష్మి, స్వర్ణ వార్డు/గ్రామ విభాగ జిల్లా అధికారి రవికుమార్ తది తరులు పాల్గొన్నారు.

## 50,000 /- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ

ఆత్రేయపురం (జి ఎస్ బి వార్త) జూలై 22 : కాకినాడ వాస్తవ్యులు కాకి రవితేజ శ్రీమతి ఉమామహేశ్వరి దంపతులు 50,000 /- రూపాయలు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా సమర్పించినారు.




## ఆర్టీసీ సమస్యలపై ప్రభుత్వానికి వివరిస్తాఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, జూలై 22: జి ఎస్ బి వార్త : రెండవ దశ ఉద్యమ కార్యాచరణలో భాగంగా బుధవారం రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు గోకవరం డిపో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రిక్ బస్సుల అమలు, స్త్రీ శక్తి పథకం అమలులో తలెత్తుతున్న ఇబ్బందులు, ఆర్టీసీ సిబ్బంది సమస్యలను పూర్తిగా వివరించామని మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారని జేఏసీ నాయకులు అన్నారు. మా ప్రధాన డిమాండ్లు ఆర్టీసీ సిబ్బందితోనే ఎలక్ట్రిక్ బస్సులు నడిపే విధంగా తగు చర్యలు తీసుకోవాలనిఉన్నతాధికారులతో మాట్లాడాలని, విజయవాడకు గోకవరం డిపో నుండి నడిచే బస్సుల స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని1ల19సర్కులర్ కచ్చితంగా అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం డిపో జేఏసీ నాయకులు ఎంఎంఎస్ నారాయణ, జి ఎస్ రావు,బి సూర్యచంద్రరావు, వి వీరభద్రరావు, పడాల బంగారయ్య, ఎం శ్రీను, కోండ్రోతు సుబ్బారావు, బోరుసు చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లకడియం, సీతారాంపురంలో ఘనంగా కంబాల కానుక వనిత వేడుక

రెండు గ్రామాలలోని 1300 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేసిన కంబాల శ్రీనివాసరావు..



గోకవరం జూలై 22 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలంలో పల్లకడియం, సీతారాంపురం గ్రామాలలో మంగళవారం రాత్రి నిర్వహించిన కంబాల కాను వనిత వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆయా గ్రామాల మహిళలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, అభిమానులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఆయా గ్రామాలలోని పలు ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి రెండు గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, జయప్రదం చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు పల్లకడియం గ్రామంలో 620 మందికి సీతారాంపురం గ్రామంలో 680 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు చేరిన దస్తావేజులేఖర్ల సమ్మె



అమలాపురం జూలై 22( జి ఎస్ బి వార్త) : అమలాపురం సబ్ రిజిస్టర్ పరిధిలోని దస్తావేజు లేఖరులు జూలై 20 నుంచి జూలై 31 వ తేదీ వరకు పెన్డౌన్ కార్యక్రమం లో జీవో నెంబర్ 396 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రజల ఆస్తుల సమాచారామలకు భద్రత దస్తావేజులకు పరిపక్వత ఉండదని మరియు లేఖరి వృత్తిపై జీవించుచున్న లక్షలాది కుటుంబాలు వృత్తి లేక జీవనోపాధి కోల్పోతున్నారని జీవో నెంబర్ 396 అమలుపై ప్రభుత్వం వారు పునారాలోచన చేయాలని కోరారు ఎన్నో ఏళ్లుగా పెన్ను నే జీవనాధారం చేసుకుని జీవిస్తున్న లేఖర్ల ఉపాధిని దెబ్బతీయడం బాధాకరమన్నారు దస్తావేజు లేఖర్లకు ఉపాధి భరోసా కల్పించాలని, రిజిస్ట్రేషన్ సేవల ప్రైవేటీకరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లిలి

## అమలాపురంలో "2 ఏళ్ల నమ్మకం

**అభివృద్ధి, సంక్షేమం" ప్రచార కార్యక్రమంపై కబ్ ఇన్‌ఛార్జ్‌ల సన్నాహక సమావేశం**



అమలాపురం జూలై 22 ( జి.ఎస్.బి వార్త) :కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, అమలాపురం నియోజకవర్గ వ్యాప్తంగా జూలై 27 నుండి ప్రారంభం కానున్న "2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి అమలాపురం ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. అమలాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతి బుధవారం క్రమం తప్పకుండా నిర్వహించే క్యాడర్ క్యాలెండర్ సమావేశంలో భాగంగా, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ కబ్ ఇన్‌ఛార్జ్‌లతో భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు పాల్గొని, ప్రచార కార్యాచరణపై నాయకులకు, కార్యకర్తలకు సమగ్ర దిశానిర్దేశం చేశారు. ప్రతి బూత్ పరిధిలో ప్రతిరోజూ కనీసం 30 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రచారంలో భాగంగా కరపత్రాల పంపిణీతో పాటు, ప్రజల అభిప్రాయాలను సేకరించి, ప్రతి ఇంటి వద్ద తీసిన ఫోటోలను మైటీడీపీ యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగించిందని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా కింద పింఛన్లను పెంచడం, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందించడం, తల్లికి వందనం, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇళ్ల నిర్మాణం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అనేక పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామని పేర్కొన్నారు.

## రూ.15 లక్షల నిధులతో యాదవ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన



సామర్లకోట, జూలై 22, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణ పరిధిలోని 10వ వార్డులో యాదవ సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ సామాజిక వర్గాలకు సంబంధించి మొత్తం 20 సామాజిక భవనాల నిర్మాణానికి నిధులు అందించినట్లు తెలిపారు. రూ.15 లక్షల నిధులతో పదో వార్డులో యాదవ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టడం జరిగిందన్నారు. 2014 టిడిపి ప్రభుత్వంలో నియోజకవర్గంలో కమ్యూనిటీ హాల్ కు నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించగా 2019 వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే నియోజకవర్గంలో సామాజిక భవన నిర్మాణం పనులు, కళ్యాణ మండపాల పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లో సమస్యలపై మహిళలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రత్నమణి, మున్సిపల్ కమిషనర్ ఎన్ కనకారావు, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, సరోజ వాసు, యాదవ సంఘం ప్రెసిడెంట్ నమ్మి శ్రీనివాసు, అందుగురి జార్జి చక్రవర్తి, పిట్టా జానకి రామారావు, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, ముసిరెడ్డి శ్రీరాములు, గోల్తి సత్యనారాయణ, బొందల రామలక్ష్మి,గుడాల శంకర్, కాళ్ళ రవీంద్ర బాబు, మడగల శ్యామ్, దేవళ్ళ శివ, జల్లి సుధాకర్, పడాల వీరబాబు, వాడపర్తి భద్రరావు, యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు "మన డబ్బులు మన లెక్కలు"

### డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి



సామర్లకోట, జూలై 22, జి ఎస్ బి వార్త : మహిళా సంఘాల పొదుపు లెక్కలను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "మన డబ్బులు -- మన లెక్కలు" మొబైల్ యాప్ మహిళల ఆర్థిక సాధికారతకు ఎంతో దోహదపడుతుందని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. బుధవారం సామర్లకోట, పెద్దాపురం పట్టణాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన "మన డబ్బులు -- మన లెక్కలు" అవగాహన ర్యాలీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మహిళలు పొదుపు చేసే ప్రతి రూపాయి వివరాలు, సంఘాల లావాదేవీలు, ఖాతాల సమాచారం ఎప్పటికప్పుడు వారి చేతిలోనే ఉండేలా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ "మన డబ్బులు -- మన లెక్కలు" యాప్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ యాప్ ద్వారా మహిళలు తమ మొబైల్ ఫోన్‌లోనే పొదుపు ఖాతాల వివరాలు, రుణాల సమాచారం, నెలవారీ లావాదేవీలు, చెల్లింపులు, నిల్వలు వంటి వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవచ్చని తెలిపారు. దీంతో లెక్కల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు పొరపాట్లకు అవకాశం తగ్గి, మహిళల్లో డిజిటల్ అవగాహన కూడా మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో మెప్మా అధికారులు, సిబ్బంది, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అభినందించారు. మహిళా సంఘాల సభ్యులంతా ఈ యాప్‌ను తప్పనిసరిగా వినియోగించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగాహన ర్యాలీలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ రత్నమణి, మున్సిపల్ కమిషనర్లు ఎన్.కనకరావు, శ్రీకాంత్ రెడ్డి, సి ఎం ఎం సయ్యద్ హుస్సేన్, సామర్లకోట పెద్దాపురం జనసేన పార్టీ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్(సరోజ్ వాసు ), పోలమరశెట్టి సత్తిబాబు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, పిట్టా జానకి రామారావు, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, వల్లూరి దొరబాబు, తుమ్మల ప్రసాద్, అత్తిలి కృష్ణ,వీల్ మడగల శ్యామ్ కుమార్, జల్లి సుధాకర్, కూటమి నాయకులు, అధికారులు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తీర్ణతా శాతం పెంపునకు కృషి చెయ్యాలి

### జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరిశీలన

సామర్లకోట, జూలై 22, జి ఎస్ బి వార్త : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చెయ్యాలని జిల్లా ఇంటర్మీడియట్ ఉప విద్యా శాఖ అధికారి జె రాంబాబు పిలుపునిచ్చారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల ను కాకినాడ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రాంబాబు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 24వ తేదీ జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రిన్సిపాల్, అధ్యాపకులకు సూచించారు. అలాగే విద్యార్థులందరూ మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించేలా తరగతి బోధన, పరీక్షల నిర్వహణ కోసం నిరంతరం కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఒకేషనల్ విద్యార్థులకు ఓజేటి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని, దాని ద్వారా విద్యార్థులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇంటర్మీడియట్ విద్యాశాఖ కృషి చేస్తుందన్నారు. అధ్యాపకులందరూ సమయపాలన పాటించి ప్రభుత్వం సూచించిన విధంగా కళాశాల నిర్వహణలో ప్రిన్సిపాల్ కు సహకరించాలని కోరారు. అడ్మిషన్స్ పెంచడంలోనూ, కళాశాలను నిర్వహించడంలోనూ ప్రముఖ పాత్ర పోషిస్తున్న ప్రిన్సిపాల్ సిహెచ్ లీలా శ్రీదేవి ని అభినందించారు. సీనియర్ అధ్యాపకులు ఎస్ రమేష్, జువాలజీ అధ్యాపకులు పి జగదీశ్వర్ రావు, కళాశాల జూనియర్ అసిస్టెంట్ కృష్ణాజి ఇతర అధ్యాపకులంతా డిఐఇఒ రాంబాబు ను ఘనంగా సత్కరించి మొదటిసారి కళాశాలకు విచ్చేసిన సందర్భంగా అభినందించారు.



## ప్రపంచ బ్రెయిన్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ మీడియా సమావేశం, పోస్టర్ విడుదల





అమలాపురం, జూలై 22( జి.ఎస్. బి వార్త ): ప్రపంచ బ్రెయిన్ డే సందర్భంగా మెడికవర్ హాస్పిటల్, కాకినాడ ఆధ్వర్యంలో అమలాపురం ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి మెదడు ఆరోగ్యం, బ్రెయిన్ సంబంధిత వ్యాధులు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో ఫిజిషియన్, ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డా. కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ, "మన శరీరాన్ని నియంత్రించే ప్రధాన అవయవం మెదడు. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్, ధూమపానం, మద్యపానం, అధిక ఒత్తిడి, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాల వల్ల బ్రెయిన్ స్ట్రోక్, ఇతర న్యూరోలాజికల్ సమస్యలు పెరుగుతున్నాయి. ముఖం ఒకవైపు వంగిపోవడం, చేతులు లేదా కాళ్లు బలహీనపడటం, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి చేరుకోవాలి. సమయానికి చికిత్స అందిస్తే బ్రెయిన్ స్ట్రోక్ వల్ల కలిగే శాశ్వత వైకల్యాన్ని నివారించే అవకాశం ఉంటుంది" అని తెలిపారు. అనంతరం ప్రముఖ న్యూరో సర్జన్ డా. చందు లింగోలు మాట్లాడుతూ, "యువతలో రోడ్డు ప్రమాదాల కారణంగా తలకు తీవ్ర గాయాలు పెరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ వినియోగించాలి. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాల వల్ల కలిగే మెదడు గాయాలు జీవితాంతం ఇబ్బందులకు దారితీయవచ్చు" అని హెచ్చరించారు. బ్రెయిన్ ట్యూమర్ గురించి వివరిస్తూ, తరచూ తీవ్రమైన తలనొప్పి, వాంతులు, చూపు మందగించడం, మూర్ఛలు రావడం, శరీర భాగాల్లో బలహీనత వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు.

## ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం పై రైతులకు శిక్షణ



సామర్లకోట, జూలై 22, జి ఎస్ బి వార్త : వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) - కాకినాడ బ్లాక్ సహకారంతో సామర్లకోట మండలం ఉండూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంట సాగు, నానో సాంకేతిక ఆధారిత పోషకాల వినియోగం, ఎల్ నినో ప్రభావం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ ఏ సీతారామ శర్మ (శాస్త్రవేత్త ) పాల్గొని రైతులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. వరి పంటకు బెంగాల్ పద్ధతిలో వరి నాటితే ఎకరా పొలం 6 నుంచి 10 కేజీల విత్తనం సరిపోతుందని, విత్తనశుద్ధి సుడోమోనాస్ ఫ్లోరోసెన్స్ తో (8 గ్రాముల ఒక కేజీ వరి విత్తనానికి) వరి పంటకు వేసుకోవాలని, దాని వలన వరి పంటలో వచ్చే తెగుళ్లను సమర్ధవంతంగా నివారించి కోవచ్చని, జీవన ఎరువులు వాడి రసాయనకి ఎరువులు ఖర్చు తగ్గించుకొని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. సామర్లకోటలోని జీవన ఎరువులు (భీమేశ్వర స్వామి ఆలయం దగ్గర) తయారవుతున్నాయని రైతులు వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నీటి యాజమాన్యం పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే దుర్గా లక్ష్మీ పాల్గొని మాట్లాడుతూ ఈ సీజన్ నుంచి ఎరువులు" ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్స్ సేల్స్" యాప్ ద్వారా ఇస్తున్నామని ఈ విధానంలో రైతులు స్వయంగా ఎరువులు యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని లేదంటే రైతు సేవ కేంద్రం సిబ్బంది లేదా ప్రాథమిక సహకార సంఘాలు ద్వారా కూడా ఎరువులు బుక్ చేసుకోవచ్చని రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీ వంగపండు మురళీధర్ రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గురించి వివరించారు. ఎకరాకు వరి పొలం కు రూ. 760లు ప్రీమియం బ్యాంకుకు చెల్లించి వరి పంట బీమా చేయించుకోవాలని ఆగస్టు 15 భీమ ప్రీమియం చెల్లించుటకు చివరి తేదీ అని రైతులకు వివరించడం జరిగింది. నానో యూరియా, నానో డిఏపి గురించి వివరించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు ఎంత వాడాలో కూడా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కమల, రూప గ్రామ వ్యవసాయ సహాయకులు భవిత, జాయ్ పేపకాయలు సుబ్బారావు, కొప్పిరెడ్డి వీరాస్వామి, బత్సుల రామారావు, సలాది తాతాజీ, పేపకాయలు నాగబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## చేప పిల్లల ఉత్పత్తిపై ఉచిత శిక్షణ...



సామర్లకోట, జూలై 22, జి ఎస్ బి వార్త : సామర్లకోట మండలం వేట్లపాలెం మత్స్య కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తిపై మత్స్యకార సొసైటీ సభ్యులు, రైతులు, యువతకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు తెలిపారు. బుధవారం కర్నూలు జిల్లాకు చెందిన మత్స్యకారులకు వేట్లపాలెం చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో ప్రత్యేక శిక్షణ అందించారు. పెద బ్రహ్మదేవం, ఏలేరు ప్రాజెక్టు వద్ద కూడా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. ఆధునిక టెక్నాలజీతో చేపట్టిన చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం వేట్లపాలెంలో ఏర్పాటు చేయటం రాష్ట్రంలోనే అతి ప్రధానమైనదని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడిఏ ప్రకాష్, ఇన్స్పెక్టర్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి కంబాల రూ.3 వేలు, 25 కిలోల బియ్యం అందజేతలి

గోకవరంజూలై 22 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం గాదరాడ గ్రామానికి చెందిన సమ్మంగి సూర్యకుమారి అనే యువతి గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కుడి కాలు పాదం కోల్పోయింది. ఎటు తిరగలేని పరిస్థితి, ఏపని చేసుకోలేని దుస్థితి ఆమెది. భర్త దూరంగా ఉంటున్నాడు. కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి బాగోలేదు. ఇద్దరు పిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు చేస్తున్న సేవా కార్యక్రమం గురించి తెలుసుకొని తన పరిస్థితిని ఆయనకు వీడియో ద్వారా వివరించి, సహాయం చేయాలనీ కోరింది. ఆమె పరిస్థితిని తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు గారు ఆమెకు తక్షణమే సహాయంగా రూ. 3,000 నగదు, 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.

## మూడవరోజుకు చేరిన దస్తావేజు లేఖర్ల పెన్ డౌన్



అనపర్తి జూలై 22 (జి ఎస్ బి వార్త ) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 396 ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలు మూడో రోజుకు చేరాయి. అనపర్తి, బిక్కవోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు, నిరసనలు కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనపర్తి సబ్ - డి దస్తావేజుల లేకర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి ఉమా శంకర్ రెడ్డి, బిక్కవోలు సబ్ డి దస్తావేజులేఖర్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు మజ్జి గణపతరావు మాట్లాడుతూ ప్రభుత్వం 396 జీవోను వెంటనే రద్దు చేయాలని, దస్తావేజులేఖర్ల జీవనోపాధికి ఇబ్బంది కలిగించే ఇటువంటి జీవోలను ప్రభుత్వం ఎప్పటికీ అమలు చేయకుండా, దస్తావేజులేఖలకు లైసెన్స్ లో మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ రిజిస్ట్రేషన్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నామని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుములు సక్రమంగా చెల్లించేలా ప్రజలకు సహకరిస్తున్నామని తెలిపారు. తమ వల్ల ప్రభుత్వం గానీ, ప్రజలు గానీ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనలేదని, అలాంటి పరిస్థితుల్లో రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు అవసరం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు సైతం తమ సేవలను వినియోగించుకుంటున్నారని, ప్రజలు కూడా దస్తావేజు లేఖర్ల ద్వారానే రిజిస్ట్రేషన్ సేవలను పొందాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం సమంజసం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాలని, దస్తావేజు లేఖర్ల వృత్తి వేలాది కుటుంబాలకు జీవనాధారమని, రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు ఏర్పాటు వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధిస్త్ర కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం, ఉన్న ఉపాధిని కూడా దూరం చేయడం సరైన విధానం కాదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ దివంగత అధ్యక్షుడు రౌతు పండు విగ్రహ ఆవిష్కరణ



గోకవరంజూలై 22 జి ఎస్ బి వార్త : గోకవరం దివంగత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతు పండు విగ్రహ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ప్రెస్ క్లబ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, అభిమానులు, ప్రెస్ క్లబ్ సభ్యులు భారీగా తరలివచ్చారు. వీరి నడుమ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం వీరంతా పండు విగ్రహానికి పూలమాలలు వేసి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వీరందరూ మాట్లాడుతూ పండుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పండు లేని లోటు తీర్చలేనిదంటు కన్నీటి పర్యాంతమయ్యారు. విలేకరులందరిని ఒకే తాటిపై తీసుకొచ్చి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపనలో ఆయన చేసిన కృషిని, తమకు అందించిన తోర్పాటును ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు.



# విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి : ట్రాఫిక్ సీఐ.



కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త : విద్యార్థులు చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవాలని కాకినాడ ట్రాఫిక్-1సర్కిల్ ఇన్స్పెక్టరు ఎన్. లక్ష్మీ రమేష్ పేర్కొన్నారు. స్థానిక జగన్నాధపురం రవీంద్ర భారతి పాఠశాలలో బుధవారం విద్యార్థులు-నాయకత్వ లక్షణాలు అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలను అందించారు. ఈసందర్భంగా నాయకత్వ ప్రాముఖ్యత, లక్షణాలు విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలు, ఇతర సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. రవీంద్ర భారతి విద్యాసంస్థల చైర్మన్ ఎంఎస్ మణి మాట్లాడుతూ విద్యార్థి నాయకులకు చిత్తశుద్ధి అంకితభావం మరియు శ్రేష్టత నిబద్ధత వంటి ఉత్తమ లక్షణాలు కలిగి ఉండాలని తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇంచార్జ్ వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొని నూతన నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు ప్రతిభావంతమైన నిర్ణయాలతో తోటి విద్యార్థులలో క్రమశిక్షణ నైతిక విలువలను బాధ్యతలను పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి వెంకటేష్, ఉత్తమ చంద్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిఎంను కలిసిన టీడీపీ కాకినాడ రూరల్ ఇన్‌చార్జ్ పిల్లి అనంతలక్ష్మి దంపతులు



కాకినాడ రూరల్ జూలై 22 జి ఎస్ బి వార్త : తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ ఇన్‌చార్జ్‌గా నియామకమైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఆమె భర్త సత్యనారాయణమూర్తి విజయవాడ సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు సీఎంకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, పార్టీ సంస్థాగత బలోపేతం, కమిటీల ఏర్పాటు మరియు కార్యకర్తల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించినట్లు పిల్లి అనంతలక్ష్మి వెల్లడించారు. అనారోగ్యంతో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను అందజేసి, వాటిని సానుకూలంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 27 నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నట్లు వివరించారు. రాబోయే పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులతో కలిసి సమష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విద్యార్థులకు పుస్తకాలు అందించిన విద్యా వికాస్ సర్వీస్ సొసైటీ




అనపర్తి జులై 22 (జి.ఎస్.బి వార్త ) ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, మానస హాస్పిటల్ అధినేత కర్రి రామారెడ్డి స్థాపించిన విద్యా వికాస్ సర్వీస్ సొసైటీ ద్వారా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల అనపర్తి విద్యార్థులకు, పాఠశాల గ్రంథాలయానికి సుమారు 30 వేల రూపాయలు విలువైన పుస్తకాలను సంస్థ ప్రతినిధుల ద్వారా అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సభలో సభాధ్యక్షులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులగం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిక కాబడిన పాఠశాలలకుఎంతో విలువైన పుస్తకాలను విద్యార్థులకు, పాఠశాల గ్రంథాలయానికి అందించిన రామారెడ్డి ,విద్యా వికాస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పుస్తకాలను ఉపయోగించుకుని విద్యార్థులు జ్ఞాన సముపార్జన చేయాలని ఆయన కోరారు. సంస్థ తరఫున వచ్చిన విద్యా వికాస్ సర్వీస్ సొసైటీ కోఆర్డినేటర్ జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ కర్రి రామారెడ్డి ఒక ప్రక్క హాస్పటల్ నిర్వహిస్తూనే ఇప్పటికీ 89 డిగ్రీలు చేశారని 100 డిగ్రీలు చేయాలన్నదే తన ధ్యేయమని అటువంటివారిని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని, అప్పుడే మా సంస్థ చేస్తున్న సహాయానికి విలువ ఉంటుందని అన్నారు. మరొక అతిథి ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్. ఎన్ఎం.ఎస్ పరీక్ష కొరకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి శ్లాఘనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయబడ్డాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్జున, వాడపర్తి శ్రీనివాస్, వేణుగోపాల రెడ్డి, కిషోర్ కుమార్, విజయ మోహన్, నాయక్, చైతన్య, సునీత, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళులు



అనపర్తి జులై 22 ( జి ఎస్ బి వార్త ) అనపర్తి మండలం రామవరంలో "జాతీయ జెండా ఆమోద దినోత్సవం" సందర్భంగా భారత జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ,అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు నివాళులర్పించారు.

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ 2026 - 27 సమావేశం నిర్వహించిన భూపతి రాజు



కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త ఫ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ (సాయిబాబు రాజు ) బుధవారం 2026-27 సం నకు పౌర గ్రంథాలయ శాఖ సంచాలకుల వారు ఆమోదించిన బడ్జెట్ ను ఖర్చు చేయుటకు బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ సెక్రటరీ కె జె ఎస్ ఎల్ కుమారి, ఆమోద సంఘ సభ్యులు అయిన జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి, పౌర సంబంధాల శాఖ అధికారి, వయోజన విద్యాశాఖ అధికారి, తదితర శాఖల అధికారుల సమక్షంలో బడ్జెట్ ఖర్చులు వివరములు వివిధ అంశములపై ప్రతిపాదనలను పరిశీలించి ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ సంబంధించిన అధికారులు కే కిషోర్, ఎం శ్రావ్య, సాయి, వీర్రాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు .

# పేదలకు అధునాతన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి జూలై 22 (జి ఎస్ బి వార్త ) పేదలకు అధునాతన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి ఏరియా ఆసుపత్రిలో డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు , వైద్యులు, సిబ్బందితో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. భవన నిర్మాణాల పురోగతి,వసతుల కల్పన గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలోఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం ఆగస్టు నెలఆఖరికి పూర్తి కావస్తుంది అని ఇంజనీరింగ్ అధికారులు చెప్పడం జరిగిందన్నారు . ఐపిఎల్ ల్యాబ్ నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని,రాష్ట్రంలో ఉన్న అనేక ల్యాబ్లు ,ఇతర సౌకర్యాలు అన్నిటిని ఒకే చోట నుంచి కేంద్రీకృతంగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి, మంత్రులు అనుకోవడం వలన రెండు దఫాలు వాయిదా పడడం జరిగిందని వివరించారు. ఆసుపత్రిలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు , బ్లడ్ స్టోరేజ్ విభాగం, సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి:

## 24న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి



కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త : విద్యారంగంలో తగిన మార్పులు తీసుకురావాలని మరియు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 24వ తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు కాకినాడ కచేరిపేటలోని సుందరయ్య భవన్‌లో బంద్ గోడ పత్రికను (పోస్టర్) నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు, పీడీఎస్‌యూ (గ్రాఖ) రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు,గ్రాఖ(ఎ) రాష్ట్ర కార్యదర్శి సతీష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి, విద్యార్థి జేఏసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. బుల్లిరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తు: కేంద్ర ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని, తమ హక్కులకై ప్రశ్నించే వారిపై నిరంకుశంగా ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. 'ఛలో పార్లమెంట్' కార్యక్రమంలో శాంతియుతంగా పాల్గొన్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి, క్రూరంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఒక విద్యార్థిని ప్రస్తుతం చావుబతుకుల మధ్య పోరాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 14 ఏళ్లలో దేశవ్యాప్తంగా 152 ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, ఇది వేల కోట్లతో కూడిన వ్యాపారంగా మారిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 50 వేల మందికి పైగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. దీనికి జవాబుదారీగా ఉంటూ ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మరియు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష నేతలు నోరు మెదపకపోవడం విచారకరమన్నారు. విద్యార్థుల పోరాటానికి భయపడి బీజేపీ ప్రభుత్వం ఇంటర్నెట్ నిలిపివేత, మెట్రో సేవల రద్దు వంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కావున ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై 'ఛలో లోక్ భవన్' మరియు ఈ నెల 24న జరిగే విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.?ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. లోవరాజు, జిల్లా నాయకులు వాసుదేవ్, రోహిత్, ఆదర్శ్, నాయకుడు అలీ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అమానుష దాడిని ఖండిస్తూ సిఐటియు ధర్నా

## కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలని, ఉద్యమకారులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్

## బయటి వ్యక్తులకు పోలీసు యూనిఫాం, లాఠీలు ఎలా వచ్చాయని ప్రశ్న




కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త : ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అమానుష దాడిని ఖండిస్తూ సిఐటియు కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం ఉదయం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి. బేబిరాణి, జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ దేశరాజధాని లో విద్యార్థులపై జరిగిన దాడి సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఆడపిల్లలను తాకుతూ పోలీసులు వ్యవహరించిన తీరు చాలా అభ్యంతరకరంగా ఉందన్నారు. ప్రశ్న పత్రాల లీకేజి వల్ల నీట్ పరీక్ష రద్దవడం వల్ల ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు పరామర్శించి కనీస మానవత్వం కూడా చూపలేదన్నారు. ఈ విషయం పై ప్రధానమంత్రి స్పందించాలని , కేంద్ర ప్రభుత్వం ఉద్యమకారులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జెన్ జి తరాన్ని తక్కువ అంచనా వేయరాదని, పాలకులు విధానాలు మార్చుకోవాలని, లేనిపక్షంలో వారే కనుమరుగయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. అంబేడ్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు ఉద్యమానికి సంఘీభావంగా తెలియచేసి మాట్లాడారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థులు చేస్తున్న డిమాండ్ న్యాయంగా ఉందన్నారు. ప్రశ్న పత్రాలు లీకేజీలతో భావి భారత పౌరుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందరికీ ఆరోగ్యం, వైద్యం చాలా అవసరం అవుతున్న రోజుల్లో నిపుణులైనటువంటి వైద్యులు తయారు కావాలన్నారు. లీకేజీ పేపర్లతో వైద్యులు తయారైతే దేశ ప్రజల ఆరోగ్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. దేశంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజలు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. రాజ్ కుమార్, నగర కన్వీనర్ మలక వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, రొంగల ఈశ్వరరావు, నక్కిళ్ళ శ్రీనివాస్, అనపర్తి ఏడుకొండలు, సిహెచ్. విజయ్ కుమార్, వివిఎన్. కుమార్, ఆర్. తలుపులమ్మ, ఎం. రవి, పి . సూర్యారావు, ఎస్ . శ్రీను, సత్యవతి, నాగాబత్తుల సూర్యనారాయణ, పలివెల వీరబాబు, సామాజిక సాధన సమితి నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న నీటి కుళాయికి మరమ్మతులు చేపట్టాలి.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి,సంక్షేమం మౌలిక వసతులు కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలి. ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్.



దేవీపట్నం,జూలై 22. జి ఎస్ బి వార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని అలాగే పోలవరం జిల్లా,దేవీపట్నం మండలం,ఇందుకూరు గ్రామపంచాయతీ ఐన ఇందుకూరు గ్రామానికి సమీపంలో ఉన్న (1) ఎస్టీ వారికి (2) ఎస్సీ వారికి సంబంధించిన స్మశాన వాటికలకు గ్రామానికి సమీపంలో ఉన్న మంచినీటి ట్యాంక్ నుండి పైపులు ద్వారా మంచి నీటి కుళాయి గతంలో నిర్మించారు. ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కాలంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రాత్రుల సమయంలో మంచినీటి కుళాయి పైప్ తో సహా ట్యాప్ ను విరగ కొట్టడంతో ఇప్పుడు ఇందుకూరు గ్రామంలో ఉన్న మంచినీటి వాటర్ ట్యాంకు నీళ్లు ఎక్కించడానికి కరెంటు మోటారు ఆన్ చేస్తే నీళ్లు అధిక మొత్తంలో వృధాగా పోతున్నాయి. ఈ విషయంపై స్థానిక ఇందుకూరు పంచాయతీ సెక్రెటరీ జి.మమతకి ఏపీ ఆదివాసీ జేఏసీ నాయకులు తెలియజేస్తే మంచినీటి కుళాయి మరమ్మత్తులు చేయడానికి పంచాయతీలో బడ్జెట్ లేదని తెలియజేశారు. కావున ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వారు గ్రామ పంచాయతీల అభివృద్ధి మరియు సంక్షేమం మౌలిక వసతులు కోసం తక్షణమే నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఈరోజు క్షేత్రస్థాయిలో ఇందుకూరు గ్రామానికి సమీపంలో ఉన్న స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన కరెంటు మోటార్ ఆన్ చేయగానే వృధాగా పోతున్న మంచినీటి కుళాయిని పరిశీలించడం జరిగిందన్నారు. అధిక మొత్తంలో మంచినీళ్లు వృధాగా పోతున్న కుళాయిని మరమ్మతులు చేయకపోవడంతో గ్రామస్తులందరికీ మంచినీటిని సరఫరా చేసే మంచినీ ట్యాక్ కి నీళ్లు ఎక్కించలేకపోతున్నామని సిబ్బంది తెలియజేశారు. కావున సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టడం వలన పక్కనే ఉన్న పశువుల తొట్టి కూడా మంచి నీళ్లు అందుతాయన్నారు. మంచినీటి కుళాయికి మరమ్మత్తులు చేపట్టకపోతే ప్రధానంగా ఇందుకూరు గ్రామంలో ఉన్న 250 కుటుంబాలకు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. కావున తక్షణమే పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గాని స్థానిక ఎంపీడీవో గాని స్పందించి కుళాయికి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## సన్ పిక్చర్స్ నమ్మకం.. రజనీ తర్వాత అంత భారీగా బన్నీపైనేనా?




సౌత్ సినీ ఇండస్ట్రీలో భారీ సినిమాలు అంటే ముందుగా గుర్తుకు వచ్చే నిర్మాణ సంస్థల్లో సన్ పిక్చర్స్ ఒకటి. సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్, అన్నాత్తే వంటి చిత్రాలను నిర్మించిన ఆ బ్యానర్, ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో రాకా ప్రాజెక్టును తెరకెక్కిస్తోంది. దీంతో రజనీ తర్వాత సన్ పిక్చర్స్ అంతటి నమ్మకాన్ని అల్లు అర్జున్ పైనే ఉంచిందా అన్న చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది. సినిమాసమీక్షలు నిజానికి సన్ పిక్చర్స్ గత కొన్నేళ్లుగా పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు పొందిన నటులతోనే సినిమాలు నిర్మిస్తోంది. ముఖ్యంగా రజనీకాంత్ తో చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించాయి. అదే సమయంలో తమిళ స్టార్ హీరో విజయ్ తో కూడా ఆ సంస్థ పనిచేసింది. అయితే ప్రస్తుతం అల్లు అర్జున్ తో వర్క్ చేస్తున్న ప్రాజెక్ట్ మాత్రం ప్రత్యేకంగా కనిపిస్తోంది. పుష్ప సినిమాతో అల్లు అర్జున్ పాన్ ఇండియా రేంజ్ లో ఓ రేంజ్ లో గుర్తింపు తెచ్చుకున్నారు. హిందీ మార్కెట్ లో కూడా ఆయనకు భారీ ఫ్యాన్ బేస్ ఏర్పడింది. పుష్ప-2 విజయంతో ఆ క్రేజ్ మరింత పెరిగింది. దీంతో పాన్ ఇండియా మార్కెట్ ను దృష్టిలో పెట్టుకుని సన్ పిక్చర్స్ అల్లు అర్జున్ తో భారీ ప్రాజెక్టుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇక రాకా చిత్రానికి అట్లీ దర్శకత్వం వహిస్తుండటం మరో ప్రత్యేకత. కమర్షియల్ ఎలిమెంట్స్ ను భారీ స్థాయిలో ప్రేక్షకులకు అందించడంలో అట్లీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే బాలీవుడ్ లో జవాన్ తో సత్తా చాటిన ఆయన, ఇప్పుడు బన్నీతో పాన్ ఇండియా చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దీంతో ఆ కాంబోపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతేకాదు సినిమాలో దీపికా పదుకొణె, మృణాల్ ఠాకూర్, రష్మిక మందన్న, జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్లు కీలక పాత్రల్లో కనిపించనున్నారట. అంత భారీ క్యాస్టింగ్ తో రూపొందుతున్న ఆ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా ఆసక్తి నెలకొంది. అయితే సన్ పిక్చర్స్ ఇప్పటివరకు భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టిన చిత్రాల్లో ఎక్కువగా తమిళ హీరోలే కనిపించారు. కానీ ఇప్పుడు తెలుగు హీరో అల్లు అర్జున్ ను సెలెక్ట్ చేయడం, ఆయన మార్కెట్ పై సంస్థకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోందని సినీ ఎక్స్పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా నార్త్ లో అల్లు అర్జున్ కు ఉన్న క్రేజ్ ఆ నిర్ణయానికి ప్రధాన కారణమై ఉండొచ్చని అంటున్నారు. మరోవైపు, రాకా సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో మరో భారీ ప్రాజెక్ట్ను ప్రారంభించనున్నారు. దీంతో వచ్చే కొన్నేళ్ల పాటు పాన్ ఇండియా స్థాయిలో అల్లు అర్జున్ హవా కొనసాగడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా రజనీకాంత్ తర్వాత సన్ పిక్చర్స్ అంతటి భారీ స్థాయిలో నమ్మకం ఉంచిన హీరోగా అల్లు అర్జున్ నిలుస్తారా? అనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే రాకా విడుదల తర్వాత ఆ ప్రశ్నకు సమాధానం దొరికే అవకాశం ఉంది.

## మూడు ఇండస్ట్రీల్లో 'ప్రేమలు' బ్యూటీ.. వరుస హిట్లు పడితే..



ఒక హిట్ పడితే అవకాశాలు వస్తాయి. కానీ ఒకే సినిమా తర్వాత మూడు ఇండస్ట్రీల్లో వరుసగా అవకాశాలు దక్కి, నెల రోజుల వ్యవధిలో మూడు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రావడం చాలా రేర్. ఇప్పుడు ఆ ప్రత్యేకతను సొంతం చేసుకున్న నటి మమితా బైజు. ప్రేమలుతో యూత్ హార్ట్ బీట్ గా మారిన ఆ మలయాళ బ్యూటీ, ఇప్పుడు తమిళం, తెలుగు, మలయాళం ఇండస్ట్రీల్లో తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతోంది. తెలుగువార్తలు ప్రేమలు సినిమా విడుదలకు ముందు వరకు మమితా బైజు పేరు ప్రధానంగా మలయాళ ప్రేక్షకులకే తెలుసు. అయితే 2024లో విడుదలైన ఆ రొమాంటిక్ కామెడీ భారీ విజయాన్ని అందుకోవడంతో ఆమె క్రేజ్ ఫుల్ గా పెరిగిపోయింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో రీను పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సోషల్ మీడియాలో కూడా ఆమెకు ఫాలోయింగ్ భారీగా పెరిగింది. ఆ ఒక్క సినిమా మమితా కెరీర్ కు పూర్తిగా టర్నింగ్ పాయింట్ గా నిలిచింది. ఇప్పుడు మమితా వరుసగా మూడు భాషల్లో సినిమాలతో ప్రేక్షకులను అలరించనుంది. ముందుగా జూలై 23న దళపతి విజయ్ నటించిన జన నాయగన్ మూవీ విడుదల కానుంది. ఈ చిత్రంలో ఆమె కీలక పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. విజయ్ లాంటి స్టార్ హీరో సినిమాతో తమిళ ప్రేక్షకుల ముందుకు రావడం మమితాకు మరింత గుర్తింపు తీసుకురానుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ తర్వాత ఆగస్టులో సూర్య హీరోగా వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీ విడుదలకు సిద్ధమవుతోంది. ఆ చిత్రం మమితాకు స్ట్రెయిట్ తెలుగు డెబ్యూగా నిలవనుంది. ఇప్పటికే సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. సూర్య సరసన నటించే అవకాశం రావడం కూడా ఆమె కెరీర్ లో మంచి ఛాన్స్. తెలుగు ప్రేక్షకులు ప్రేమలు తర్వాత మమితాను పూర్తి స్థాయి హీరోయిన్ గా ఎలా రిసీవ్ చేసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఇక ఆ రెండు సినిమాల తర్వాత కేవలం వారం రోజుల వ్యవధిలోనే మలయాళ చిత్రం బెత్లెహెం కుటుంబం విడుదల కానుంది. నివిన్ పాలీ హీరోగా తెరకెక్కుతున్న ఆ సినిమాకు ప్రేమలు దర్శకుడు గిరీష్ ఏ.డి దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో మమితా మళ్లీ తన హోం ఇండస్ట్రీలో కూడా సందడి చేయనుంది. ఇలా చూస్తే, నెల రోజుల వ్యవధిలో మూడు ఇండస్ట్రీల్లో మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడం మమితా బైజుకు రేర్ ఫీట్ గా చెప్పొచ్చు. ఆ మూడు చిత్రాలు హిట్స్ అయితే ఆమె దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా మరింత స్ట్రాంగ్ ప్లేస్ సంపాదించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకప్పుడు సహాయ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన మమితా బైజు, ఇప్పుడు స్టార్ హీరోల సరసన నటిస్తూ తన జర్నీని కొత్త రేంజ్ కు తీసుకెళ్లింది. ప్రేమలు ఇచ్చిన గుర్తింపును ఆమె ఎంతలా యూజ్ చేసుకుంటుందో రానున్న కొన్ని వారాల్లోనే తేలిపోనుంది. అయితే ప్రస్తుతం మాత్రం మూడు ఇండస్ట్రీల్లో మమితా పేరు గట్టిగా వినిపిస్తుండడం విశేషం.

## విదేశీ వీధుల్లో మినీ ఫ్రాక్ తో సందడి చేస్తున్న రీతూ వర్మ!



షార్ట్ ఫిలిమ్స్ ద్వారా తన కెరీర్ ను మొదలుపెట్టి, ఆ తర్వాత పెళ్లిచూపులు సినిమాతో హీరోయిన్గా వెండితెరకు పరిచయమైన రీతు వర్మ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. క్యూట్ ఎక్స్ప్రెషన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకునే ఈమె.. తన చిరునవ్వుతోనే అభిమానుల హృదయాలను దోచుకుంటుందనటంలో సందేహం లేదు. నిత్యం ప్రేక్షకులను అలరించే ఈమె.. తాజాగా మరో లేటెస్ట్ ఫోటోషూట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విదేశీ వీధుల్లో సందడి చేస్తూ షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిస్ సెల్ఫ్రిడ్జ్ మ్యాక్సీ డ్రెస్ ధరించిన ఈమె విదేశీ వీధుల్లో చక్కర్లు కొడుతూ అక్కడి విదేశీయులను ఆకర్షించే ప్రయత్నం చేసింది. ఇక మరికొన్ని ఫోటోలలో షార్ట్ ఫ్రాక్ ధరించి మంత్రముగ్ధుల్ని చేసింది. అంతేకాదు అక్కడి ప్రదేశాలను ఫోటోల రూపంలో అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోలకి క్యాప్షన్ గా.." కొన్ని ప్రదేశాలను మనం విడిచి వెళ్లినప్పటికీ అవి ఇంకా మనతోనే ఉన్నాయి అనే భావన కలుగుతుంది" అంటూ చెప్పుకొచ్చింది. మొత్తానికి విదేశీ వీధిలో చక్కర్లు కొడుతున్న ఈమె.. తన చిట్టి పొట్టి బట్టలతో అక్కడివారిని ఆకట్టుకోవడమే కాకుండా ఆ ప్రాంతాలను ఫాలోవర్స్ కి చూపిస్తూ మరింత వైరల్ అయింది. ఇదిలా ఉండగా.. మరొకవైపు మెగా మేనల్లుడు పంజా వైష్ణవ్ తేజ్ తో రహస్యంగా రిలేషన్ లో ఉంది అంటూ వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా లావణ్య - వరుణ్ తేజ్ పెళ్లిలో సందడి చేసిన ఈమె.. అప్పటి నుంచే వైష్ణవ్ తేజ్ తో పరిచయం స్నేహంగా మారి ప్రేమకు దారి తీసింది అని వార్తలు వినిపించాయి. అయితే ఆ మధ్యకాలంలో వైష్ణవ్ తేజ్ స్పందిస్తూ.. రీతు వర్మ తనకు కేవలం స్నేహితురాలు మాత్రమే అని చెప్పి రూమర్స్ కి చెక్ పెట్టారు. ఆ తర్వాత లో ప్రొఫైల్ మెయింటైన్ చేశారు రీతూ వర్మ - వైష్ణవ్ తేజ్. దీనికి తోడు అప్పుడప్పుడు రీతూ వర్మ సినిమాలు ప్రకటిస్తోంది. కానీ 2023 తర్వాత వైష్ణవ్ తేజ్ ఒక్క ప్రాజెక్టు కూడా ప్రకటించలేదు.

## అప్పుడు కాజల్.. ఇప్పుడు పూజ.. సేమ్ సీన్ రిపీట్?




కొందరు హీరోయిన్లకు స్టార్ హీరోల సినిమాలు పెద్ద అవకాశాలుగా మారితే, మరికొందరికి అదే మూవీలు నిరాశను మిగులుస్తుంటాయి. ఇప్పుడు జననాయగన్ విడుదలకు ముందే అలాంటి చర్చే సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఒకప్పుడు భగవంత్ కేసరి తెలుగు వెర్షన్ లో కాజల్ అగర్వాల్ పాత్ర విషయంలో జరిగిన చర్చ.. ఇప్పుడు పూజా హెగ్డే విషయంలోనూ వినిపిస్తోంది. దీంతో అభిమానులు అప్పుడు కాజల్.. ఇప్పుడు పూజ.. సేమ్ సీన్ రిపీట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమావార్తలు ాశ్రీంశీ =ఘుస - ప్రతి సినిమా కొత్త ప్రపంచం.. ప్రభాస్ సెలక్షన్స్ వెనుక ఉన్న లాజిక్ ఇదేనా? దళపతి విజయ్ నటించిన చివరి చిత్రం జననాయగన్ గురువారం వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదల కానుంది. రాజకీయాల్లో అడుగుపెట్టిన తర్వాత విజయ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా విజయ్ తో కలిసి పూజా హెగ్డే నటిస్తుండటంతో ఆమె పాత్రపై కూడా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అయితే విడుదలకు ముందే దర్శకుడు హెచ్. వినోద్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. సినిమాలో పూజా హెగ్డే జర్నలిస్టు పాత్రలో కనిపిస్తుందని, కానీ ఆమె రోల్ కు ఆశించినంత ఇంపార్టెన్స్ ఉండదని ఆయన వెల్లడించారు. మొదట కథ రాసినప్పుడు పూజా పాత్రను మరింత డెప్త్ గా ఉంచాలని అనుకున్నప్పటికీ, సినిమా రన్ టైమ్ కారణంగా కొన్ని సన్నివేశాలను తొలగించాల్సి వచ్చిందని చెప్పారు. విజయ్, పూజా హెగ్డే మధ్య ఎలాంటి రొమాంటిక్ ట్రాక్ ఉండదని వినోద్ స్పష్టం చేశారు. సాధారణంగా స్టార్ హీరో- హీరోయిన్ కాంబినేషన్ అంటే ప్రేక్షకులు పాటలు, రొమాన్స్, పలు కీలక సన్నివేశాలు ఆశిస్తారు. కానీ జననాయగన్ లో మాత్రం పూజా పాత్ర కథకు అవసరమైనంత వరకే పరిమితమైనట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో చాలా మందికి భగవంత్ కేసరి సినిమా గుర్తుకు వస్తోంది. ఆ మూవీలో కాజల్ అగర్వాల్ నటించినప్పటికీ, ఆమె రోల్ కు తక్కువ స్క్రీన్ స్పేస్ దక్కిందనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. కథ మొత్తం బాలకృష్ణ, శ్రీలీల పాత్రల చుట్టూ తిరగడంతో కాజల్ పాత్ర పెద్దగా హైలైట్ కాలేదు. ఇప్పుడు పూజా హెగ్డే విషయంలో కూడా అదే తరహా పరిస్థితి కనిపిస్తోందని టాక్ వినిపిస్తోంది. నిజానికి.. ఇటీవల పూజా హెగ్డేకు ఆశించిన స్థాయిలో విజయాలు దక్కడం లేదు. దీంతో విజయ్ చివరి చిత్రంలో ఆమె నటించడం అభిమానులకు ఆనందాన్ని ఇచ్చింది. ాశ్రీంశీ =ఘుస - దిల్ రాజు బ్యానర్లో నందమూరి హీరో.. మిస్సైన బ్లాక్ బస్టర్ దొరుకుతుందా? ఆ సినిమా ఆమె కెరీర్‌కు మళ్లీ మంచి ఊపు తీసుకొస్తుందని చాలామంది భావించారు. కానీ విడుదలకు ముందే దర్శకుడు కామెంట్స్ చూస్తే, పూజా స్క్రీన్ ప్రెజెన్స్ పరిమితంగానే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కొన్నిసార్లు తక్కువ రన్ టైమ్ ఉన్న పాత్రలే ప్రేక్షకుల మనసుల్లో నిలిచిపోతాయి. అందుకే పూజ రోల్ రన్ టైమ్ కంటే, కథలో ఆమె ఎఫెక్ట్ ఎంత అన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరి జననాయగన్ లో పూజా హెగ్డే ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో తెలుసుకోవాలంటే ఇంకొన్ని గంటలు వేచి చూడాల్సిందే.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Japanese Beetle Advances Through Northern Italy's Vineyards And Orchards



Donnas (Italy): The iridescent green beetles native to Japan have become a growing menace in Italy, swarming through orchards and vineyards and leaving behind devastating lattice patterns in leaves that weaken the plants and reduce production. The Popillia japonica, or Japanese beetle, is a familiar pest in the United States, where it arrived more than a century ago. But it is a relative newcomer to the European continent, first detected near Milan's Malpensa airport in 2014. In Italy, it has already swarmed through the north-eastern regions of Lombardy, Piedmont and Valle d'Aosta, where it appeared last year in terraced vineyards above the town of Donnas.

"We're seeing the popillia steadily advance from terrace to terrace across our historic vineyards," said Luciano Zoppo Ronzero, a winemaker who produces Nebbiolo from the terraced vines. "We're now about the 10th terrace and can already see the popillia attacks. This means they're consuming and gradually moving up the mountain." With no natural predators and an appetite covering over 300 plants and trees, the Japanese beetle has made the European Union's list of priority pests, meaning that efforts must be made to contain and eradicate outbreaks.

he beetle is already entrenched in Italy, Switzerland and Germany, where the focus is on managing and containing expansion, while the population levels in France and Spain still allow hopes of eradication, said Daniela Lupi, an entomologist at the University of Milan. The Japanese beetle is voracious and travels en masse as it feeds. Adult beetles also hitch a ride on trains, cars and airplanes. After spending summer months feasting, the beetles mate and their larvae feed on grasses until reaching maturity, and launch the cycle anew.

The Coldiretti agricultural lobby says the pest poses a major threat to agriculture as it makes its way through the Po River Valley, Italy's breadbasket. But damage so far has been hard to quantify because often the beetle's pattern of eating away the pulp of leaves weakens the plant, lowering production, without necessarily killing healthy plants. "In some areas, the beetle has destroyed the harvest," said Lorenzo Bazzana, the head of economic affairs at Coldiretti. The larvae, known as grubs, also feed on grass roots, damaging lawns, golf courses and playing fields.

Zoppo Ronzero is concerned for both his historic terraced vineyards, carved into the mountainside and stabilized by centuries-old drystone walls, and for his production. By defoliating the vines, the beetles expose grape clusters to the sun while severely reducing the plants' ability to photosynthesize. "What scares me is the fact that in the end the grapes don't ripen. If the grapes don't ripen, it means we're not bringing home a splendid harvest, as we had hoped, but something unusable," Ronzero said. The best hope for eradicating the pests is attacking the larvae, according to Bazzana. The beetles were recently detected near Verona's Valerio Catullo airport, and experts are experimenting by introducing a microscopic parasite in the surrounding area to attack the grubs. Pheromone traps are also widely used, while the wine producers in Donnas are relying on pesticide treatments, even though the effectiveness is short-lived and labor-intensive on the steep terrain. "If we don't counter it, the population will continue to rise and so there will be strong damage to the fruits plants, to the grasses, to the ornamental plants," Lupi, the entomologist, said. "There are no problems for the human population, because they are not so dangerous, but the production is really, really lowered."

## US Completes 11th Night of Strikes on Iran as Attacks Overshadow Diplomacy

Dubai: The US military said it completed the 11th night of strikes on Iran early Wednesday as attacks across the Middle East overshadowed diplomatic efforts in Pakistan to salvage an interim ceasefire deal that has collapsed. US Central Command said targets included aircraft hangars and drone storage sites. The newest barrage came after President Donald Trump telegraphed that strikes would be intensifying.

Before the latest strikes, Iranian Interior Minister Eskandar Momeni visited Pakistan, a key mediator in the conflict seeking to revamp diplomacy. But it was unclear what new arrangement might be reached to end the war, which lately has become a battle for control over the Strait of Hormuz, a waterway vital to world energy supplies. Speaking from the Oval Office on Tuesday, Trump gave a dim view on possible talks, saying the US had "no interest in meeting." He signalled that US forces could soon target an area of Iran close to one of its main sites for enriching uranium. With negotiations and shipping through the Strait of Hormuz largely stalled, both sides have sought to gain leverage by targeting civilian infrastructure in the region relied on by millions of people. A barrage of US strikes hasn't loosened Iran's grip on the strait, through which about one-fifth of the world's crude oil and natural gas was shipped before the war. The US continued its airstrikes on the Islamic Republic into Wednesday, with Iranian air defences activating near the capital, Tehran. That came after Iran attacked a tanker in the strait, forcing the crew to abandon the ship. Iran also kept up attacks against US allies in the region. Sirens in Bahrain and Kuwait warned residents of incoming projectiles.


## Hindus for Human Rights Activists Rally in New York, San Jose Supporting Wangchuk




Washington: Activists from a US-based advocacy group held demonstrations in New York and San Jose to express solidarity with activist Sonam Wangchuk, who has been on an indefinite hunger strike in New Delhi over alleged irregularities in the conduct of the NEET exams. Activists from the 'Hindus for Human Rights' gathered at the statue of Mahatma Gandhi in New York City's Union Square and San Jose on Monday evening carrying placards bearing slogans in support of Wangchuk. The activists also raised slogans against the Indian government and demanded the resignation of Education Minister Dharmendra Pradhan. Similar solidarity demonstrations were also held outside the Indian High Commission in London and the Indian Embassy in Dublin, the Hindus for Human Rights said in a statement here on Tuesday. "Our protests sent a clear message, whether in New York or London, San Jose or Dublin: India's students deserve to be treated with fairness and dignity," the group said in a statement. "The youth of India deserve honest answers and a future they can trust. The Indian citizenry deserves open dialogue and reform, and it is time for the Indian government to take accountability," it said. Earlier this week, Hindus for Human Rights urged the Indian government to reach out to Wangchuk and other protesters who are on a hunger strike over alleged irregularities in the conduct of the NEET exams.

On Saturday, Wangchuk was whisked away by the Delhi Police from the protest site at Jantar Mantar to the Safdarjung Hospital after his health deteriorated due to over three weeks of fasting. He has since been moved to a private hospital following a Delhi High Court order. Opposition parties have come out in support of the Cockroach Janata Party and carried out massive protests against the government in Delhi.

## TVK, DMK Step Up Demand to Scrap NEET





Tamil Nadu's ruling Tamilaga Vettri Kazhagam (TVK) has intensified its demand for the abolition of the National Eligibility-cum-Entrance Test (NEET), joining the opposition in calling for the medical entrance examination to be scrapped amid nationwide protests over alleged examination irregularities. In a statement issued on Tuesday, TVK reiterated its "uncompromising and firm stand" that NEET should be abolished altogether and urged the Centre to restore full powers to states over medical education and admissions.

Meanwhile, reaffirming the DMK's long-standing opposition to NEET, senior party leader T K S Elangovan on Wednesday called for the immediate abolition of the centralised medical entrance examination, accusing the BJP-led Centre of sustaining a system that "favours" commercial coaching centres and paper leak cartels over meritorious students. Speaking to PTI , Elangovan said scrapping NEET has remained a core promise in the DMK's election manifestos and has consistently received public support in Tamil Nadu. He argued that the present admission system disadvantages talented students from underprivileged backgrounds who cannot afford expensive coaching, and cited the death of Ariyalur student Anitha as a defining moment in the state's opposition to the examination. The TVK's remarks came as student protests over NEET and examination reforms gathered momentum in New Delhi. Without naming the DMK, TVK also said it would never engage in "fraudulent politics" by promising to scrap NEET merely to win votes, an apparent reference to the DMK's 2021 Assembly election pledge. Both parties, however, remain united in demanding the abolition of NEET and greater state control over medical education.

## Police Fire Tear Gas Shells, Lathicharge Students Demanding Resignation of Pradhan



Patna: The Bihar Police on Wednesday fired tear gas shells, used water cannon and baton-charged to thwart a 'Lok Bhavan march' of student leaders here, who were demanding Union Education Minister Dharmendra Pradhan's resignation over the NEET paper leak. The protesters had gathered under the banner of the All India Students' Association (AISA), an affiliate of the CPI(ML) Liberation, and they faced the police action near Gandhi Maidan, about three km away from the Governor's residence.

CPI(ML) Liberation MLA Sandeep Sourav, who is a former AISA national general secretary, was leading the procession. "We are on the streets to bring the Modi government back to its senses. Our demand is that in the wake of the brutal suppression of the Jantar Mantar protests, not only Pradhan, but also Union Home Minister Amit Shah tender his resignation as the Delhi Police had acted upon his instructions," he told PTI Videos. Police could not immediately confirm the number of people detained in connection with the protests here. Protesters of the Cockroach Janta Party (CJP) continued their sit-in at Jantar Mantar in New Delhi on Wednesday, as the agitation over alleged irregularities in competitive examinations entered its second month.

# వారాహిమాతకు వెండి వడ్డానం సమర్పించిన భక్తుడు





పెదపూడి(జి ఎస్ బి వార్త) : కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువైన శ్రీ వజ్రవారాహి అమ్మవారికి గుప్త నవరాత్రులలో ఎనిమిదవ రోజు ఉన్మత్త వారాహి అలంకారంలో దర్శనమిచ్చారు. గొల్లల మామిడాడకు చెందిన ద్వారంపూడి సత్యనారాయణ రెడ్డి (హిందీ మాస్టర్) వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు ద్వారంపూడి రామ నాగభీమేశ్వర్ రెడ్డి శ్రీమతి జయ మాధురి దంపతుల కుమార్తె సాయి వైష్ణవి సుమారు రూ 70 వేలు విలువ కలిగిన వెండి వడ్డానాన్ని అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారికి వడ్డానాన్ని శాస్త్రయుక్తంగా ప్రధానార్చకులు త్రిపాటి అలంకరించారు. అమ్మవారి శాస వస్త్రమును వేద ఆశీర్వచనములను అందజేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ ద్వారంపూడి యువరాజా రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి మహిమ మనసులో కోరిన కోరిక నెరవేరిన వెంటనే అమ్మవారికి కానుకగా రూ 70 వేలు విలువ కలిగిన వెండి పడ్డానాన్ని సమర్పించడం జరిగిందని తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ తరపున రామనాథ భీమేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తి భగవాన్ రెడ్డి, కార్యదర్శి మండ రాజారెడ్డి; కోశాధికారి డి ఆర్ కె రెడ్డి, మోహన్ రెడ్డి, సతీష్ రెడ్డి, కర్రి రామకృష్ణారెడ్డి, భీమేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలనపై డోర్ టు డోర్ సర్వేను విజయవంతం చేయాలి

### ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు



ఐ. పోలవరం జులై 22( జియస్ బి వార్త) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి సమావేశం ఈరోజు ముమ్మిడివరం శాసనసభ్యుల కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈ నెల 27వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వ రెండేళ్ల పాలన, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించనున్న ఇంటింటికీ (డోర్ టు డోర్) సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వ విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను సమర్థవంతంగా వివరించాలని సూచించారు. అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో వివిధ అంశాలపై చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయా అంశాలను ఆన్‌లైన్ తీర్మానాల రూపంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి చెల్లి వివేకానంద నియోజకవర్గ పరిశీలకురాలు సుంకర పావని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు రాజు ఇతర ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆషాఢం సారె – గోరింటాకు పండుగ!

కరప (జిఎస్ బి వార్త) మన ఊరు మన గ్రామ దేవత పేరుతో ఆషాడం సారె – గోరింటాకు పండుగ అన్ని గ్రామాలల్లో జరపాలని జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు తెలిపారు. కరప మండలం పెనుగుదురు లో బుధవారం ఆయన మాట్లాడుతూ విజయవాడ లో జరిగిన సమావేశాలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ కార్యక్రమ పై ప్రస్తావన జరిగిందన్నారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో ధార్మిక జట్టు ఆధారంగా ఈ కార్యక్రమం జరగాలని సూచించారు. ఎవరికి వారు తమ తమ గ్రామాలలో ఉన్న గ్రామ దేవతలకు మాత్రమే సారె సమర్పించాలని తెలిపారు. ప్రచార ఆర్భాటాలుతో పొరుగు ఊరు గ్రామ దేవతలకు సారె సమర్పిస్తే లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉంటుందన్నారు. అలాగే గోరింటాకు ఆడ మగ తేడా లేకుండా ధరించాలని ఇది పెద్ద ఎత్తున పండుగులా జరుపుకోవాలని సూచించారు. దేవాలయాల ద్వారా ఆత్మ సుద్ధి జరగాలే కాని వ్యాపారాలకు, రాజకీయాలుకు తావుండకూడదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా మన ఊర్లో మన గ్రామ దేవత పేరుతో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు

కాకినాడ జిల్లా నుండి ప్రాంత సమావేశానికి జిల్లా కన్వీనర్ కంబాల నారాయణ రావు, జిల్లా మహిళా సహా కన్వీనర్ వాసం శెట్టి సూర్యవతి, కాకినాడ ఖండ కన్వీనర్ కరెడ్ల చక్రి, పిఠాపురం ఖండ కన్వీనర్ రామ సుబ్బారెడ్డి, ప్రత్తిపాడు ఖండ కన్వీనర్ తోలేటి రామకృష్ణ, తుని ఖండ కన్వీనర్ బర్ల రామ కృష్ణ పాల్గొన్నారు.



# చోడిశెట్టి నాగభూషణం కుటుంబానికి పలువురు పరామర్శ



కొత్తపల్లి జూలై 22(జి ఎస్ బి వార్త ) : కొత్తపల్లి గ్రామానికి చెందిన చోడిశెట్టి నాగభూషణం మృతి తీరని లోటని కొత్తపల్లి మండల ఎం పీ పి కారె సుధా శ్రీనివాసరావు అన్నారు. నాగభూషణం మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగభూషణం కుమారులు చోడిశెట్టిసతీష్,సురేష్ లను కారె సుధా శ్రీనివాసరావు పరామర్శించి ధైర్యం చెప్పారు. (సురేష్ ఉప్పాడ సారీస్, సాస రెస్టారెంట్స్ వ్యవస్థాపకులు)ఆంధ్రప్రభ విలేకరి సురేష్, ప్రజాశక్తి విలేకరి సతీష్ పాత్రికేయ రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటూ ప్రజలకు ఉపయోగపడేలా సేవలందిస్తున్నారని కొనియాడారు. వారి తండ్రి నాగభూషణం కూడా ఎవరితోనూ ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా అందరితో సామరస్యపూర్వకంగా మెలుగుతూ మంచి పేరు సంపాదించుకున్నారని గుర్తుచేశారు. నాగభూషణం మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి కూడా తీరని లోటన్నారు. వీవీఎస్ విద్యా సంస్థల అధినేత అనిశెట్టి కృష్ణారెడ్డి నాగభూషణం మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సురేష్, సతీష్‌లను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తండ్రిని కోల్పోయిన బాధను తట్టుకునే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని, నాగభూషణం ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అనాల సుదర్శన్ నాగభూషణం మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేష్, సతీష్‌లను పరామర్శించిన రావు గోపాలారావు కర్రి చిన్నారావు, నక్కామణికంఠ,గింజాల శ్రీనివాస్ మనే సూరిబాబు రెడ్నం దొరబాబు దంగేటి దత్తు,తదితరులు నాగభూషణం కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు

# చిన్నారులకు పాఠశాల కిలో మీటర్ దూరంలో ఉండడం సహేతుకం కాదు



యు కొత్తపల్లి జూలై 22(జి ఎస్ బి వార్త )యుకొత్తపల్లి మండలం పాత ఇసుకపల్లి గ్రామం దళిత పేటలో సామాజిక శంఖారావం లో భాగంగా కె.వి.వి.సత్యనారాయణ నాయకత్వంలో ప్రజా సంఘాల బృందం పర్యటించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకొన్నారు. ప్రదానం గా డ్రైనేజీలు లేవని, పేటలో ఉన్నటువంటి ఒకేఒక్క పాఠశాల మూసివేయడంతో అక్కడినుంచి కిలోమీటర్ దూరంలో ఉన్న పాఠశాలకు 10 సంవత్సరాల లోపులో వున్న చిన్న పిల్లలు వెళ్లడం కష్టంగా ఉందని తలిదండ్రులు చెప్పడం జరిగింది. మరియు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అమలుకావడం లేదని, మరియు నాటు సారాయి సమస్య చాలా తీవ్రంగా ఉందని అందుచేత తమ భర్తల ఆరోగ్యం పాడై ఇల్లు గుల్లఔతుందని తమ బాధలు ప్రజా సంఘాల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇన్ని సమస్యలు ఉన్న పట్టించుకోని అధికారులను నిలదీసి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామని బృందం, వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.వి.వి.సత్యనారాయణ, కె.నాగేశ్వరావు, ఎమ్.సూరిబాబు, ఏ. వాసు, డి. సోమరాజు, డి. సువర్ణ, డి. సూరిబాబు, నున్న స్వరూప, కంద్రకోట దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఆది నుండే ఉన్న జనసైనికులకు ప్రాధాన్యత ఇవ్వాలి...



యు కొత్తపల్లి జూలై 22(జి ఎస్ బి వార్త )జనసేన లో పార్టీ ఆవిర్భావం నుండి కష్టించే పని చేసిన వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని శ్రీరాంపురం సీనియర్ జన సైనికుడు పిర్ల శివాజీ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించిన జనసైనికులకు తీవ్ర నిరాశ వెలువడుతుందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నిబంధనలకు కట్టుబడి పని చేసిన వారిని కాకుండా ఓటమి కోసం కృషి చేసిన వారికి పెద్దపీట వేస్తున్నారు అన్నారు. పార్టీ బలోపేతానికి అందర్నీ కలుపుకోవడం మంచిదే కానీ ఆది నుండి జనసేనలో ఉన్న జనసైనికులకు సరైన గౌరవం ఉండటం లేదని పిర్ల శివాజీ ఆవేదన వ్యక్తం చేశారు

# పీఎంపీలకు పోస్టల్ బీమా...



కోరుకొండ జులై 22 (జి ఎస్ బి వార్త) : కమ్యూనిటీ పారామెడిక్స్&ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) గోకవరం మండల సభ్యులకు బుధవారం స్థానిక ధరణి ఫంక్షన్ హాల్ నందు మండల అధ్యక్షులు పి చిన్ని అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో రాజమండ్రి కి చెందిన సన్ స్టార్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జమ్ము కోదండ రామ్,డాక్టర్ నక్కా సుధాకర్,డాక్టర్ భాగ్యప్రీతి,డాక్టర్ కార్తీక్,డాక్టర్ పర్వీన్ లు హాజరై అధునాతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం సన్ స్టార్ హాస్పిటల్ వారి ఆర్థిక సహకారంతో మండలం లోని సభ్యులకు పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ లో కీలకమైన పీఎంపీ లకు జీవిత భీమా ఏర్పాటు చేసిన సన్ స్టార్ హాస్పిటల్ యాజమాన్యం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ సూరిబాబు, కోశాధికారి జి లాజర్,ఎమ్ నాగేశ్వరరావు, జి వెంకటేష్, జీఎస్ఎస్ ప్రసాద్, సీహెచ్ విశ్వేశ్వరరావు,జేఎన్ మూర్తి, కరాసు లక్ష్మణరావు, జి.చిట్టిబాబు లతో పాటు సభ్యులు హాజరయ్యారు. అనంతరం వైద్యులను సభ్యులు సత్కరించటం జరిగింది.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ శరవణ ఆధ్వర్యంలో చిత్రలేఖన న్యాయనిర్ణేత తులసిరావుకు ఘన సన్మానం



కాకినాడ, జూలై 20:(జిఎస్ బి వార్త) : అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్లో చిత్రలేఖన ఉపాధ్యాయులు టి. తులసిరావు గారిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఇటీవల డి.కె.వి.ఎస్. జూనియర్ కళాశాలలో నిర్వహించిన "ప్రకృతి స్ఫూర్తితో -- మన భవిష్యత్తు వాతావరణం కోసం" అనే అంశంపై జరిగిన గ్రీన్ పోస్టర్ చిత్రలేఖన పోటీకి ఆయన న్యాయనిర్ణేతగా వ్యవహరించి అత్యుత్తమ చిత్రాలను ఎంపిక చేసిన సందర్భంగా ఈ సన్మానం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు వయో విభాగాల్లోని విద్యార్థుల చిత్రాలను పరిశీలించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నాలుగు కన్సోలేషన్ బహుమతులను శ్రీ తులసిరావు గారు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు యాళ్ళ రత్నారావు మాట్లాడుతూ, "పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనది. తులసిరావు గారు నిష్పాక్షికంగా చిత్రాలను ఎంపిక చేసి ఈ పోటీకి మరింత గౌరవాన్ని తీసుకొచ్చారు. వారికి క్లబ్ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము" అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సధనాని మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీకి 20 పాఠశాలల నుండి 120 మంది విద్యార్థులు పాల్గొనడం ఆనందదాయకం. విద్యార్థుల ప్రతిభను గుర్తించి నిష్పాక్షికంగా విజేతలను ఎంపిక చేసిన తులసిరావు గారికి మా ప్రత్యేక కృతజ్ఞతలు" తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జె. సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని, అలయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సన్మానానికి స్పందించిన శ్రీ టి. తులసిరావు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ అనే గొప్ప సందేశాన్ని చిన్నారుల్లో నాటేందుకు అలయన్స్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రశంసనీయం. పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతే. కళ ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చు" అని అన్నారు. పోటీలో ఎంపికైన విజేతల పేర్లను ఆయా పాఠశాలలకు తెలియజేసి, బహుమతులను సంబంధిత పాఠశాలల్లోనే అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి రూ.5,000/-, ద్వితీయ బహుమతి రూ.3,000/-, తృతీయ బహుమతి రూ.2,000/- నగదు బహుమతులు అందజేయబడతాయి. జిల్లా స్థాయి విజేతలు అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.50,000/-తో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.25,000/-తో పాటు షీల్డ్, తృతీయ బహుమతి రూ.15,000/-తో పాటు షీల్డ్, అదనంగా నలుగురు కన్సోలేషన్ విజేతలకు ఒక్కొక్కరికి రూ.5,000/- మరియు ప్రశంసాపత్రం అందజేయబడుతుంది అని దిలీప్ కుమార్ సధనాని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంకిత్ కుమార్ జైన్, దిలీప్ జైన్, క్లబ్ కార్యదర్శి దామిశెట్టి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఎ. శివరామ్, కె. మాధురి, వై. రమ, బి. వెంకట పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలను ప్రతి ఇంటికీ చేర్చాలి

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం:(జిఎస్ బి వార్త) : కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన చారిత్రాత్మక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పారదర్శక పాలనను ప్రతి ఇంటికి చేరవేసే లక్ష్యంతో ఈ నెల 27వ తేదీ నుంచి నెల రోజులపాటు నిర్వహించనున్న "కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు" డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా వివరించాలని సూచించారు. అదేవిధంగా ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వారధిగా ప్రతి కార్యకర్త బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ప్రజలతో ఆత్మీయంగా మమేకమవుతూ ప్రభుత్వంపై వారి విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో పారదర్శక, ప్రజాకేంద్రీకృత పాలన సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజలకు వివరించాలని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు, పెట్టుబడుల ఆకర్షణ, సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను కూడా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రజల ఆశయాలే ప్రభుత్వ లక్ష్యం... ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అనే భావనతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేసి ఈ ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉండవిల్లి శివ, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, గంగవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, క్లస్టర్, కో క్లస్టర్, బూత్, డివిజన్, వార్డు కమిటీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకోవాలి



యు కొత్తపల్లి జూలై 22(జి ఎస్ బి వార్త ) : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామును పిఠాపురం నియోజకవర్గంలోని మూడుమండలాలు, టౌన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించారు. పార్టీ బలోపేతానికి అందరితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. పార్టీ కార్యక్రమాలలో భాగంగా రాబోయే స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోకూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం దగ్గర అంశాలపై చర్చించారు యు. కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్‌చార్జ్, రావు అక్షయ్, వెన్న జగదీష్, జ్యోతుల శ్రీనివాసరావు, సిహెచ్ వరలక్ష్మి, తదితరులు తాళ్లూరు రాముని కలిశారు

## కరప మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు 24 శానిటేషన్ రిక్షాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ



కరప (జీఎస్ బి వార్త) : కరప మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి శానిటేషన్ రిక్షాల పంపిణీ కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా మంజూరైన 24 శానిటేషన్ రిక్షాలను కరప మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు ఎమ్మెల్యే పంతం నానాజీ సంబంధిత గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ శానిటేషన్ రిక్షాల ద్వారా ఇరుకైన గ్రామ సందులలో కూడా చెత్తను సేకరించడానికి సులభంగా ఉంటుందని, గ్రామ పంచాయతీల పరిశుభ్రత, ప్రజారోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. అలాగే ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్పర్సన్ లు సైనవరపు భవాని శంకర్ , దూడల నారాయుడు , గంటా వీరయ్య చౌదరి (వీరబాబు) , వాసిరెడ్డి సత్తిబాబు , వెలుగుబంట్ల సూరిబాబు ,కూటమి నాయకులు శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు , టీడీపీ కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా , మండల జనసేన అధ్యక్షులు బండారు మురళి , టీడీపీ జిల్లా నాయకులు దేవు వెంకన్న , భోగిరెడ్డి కొండబాబు , నల్లే ప్రసన్న కుమార్ , మాజీ జడ్పీటీసీ నురుకుర్తి వెంకటేశ్వర రావు ,బీజేపీ నాయకులు రాంబాల వెంకటేశ్వర రావు , పితాని లీలా , గొల్లపల్లి చంద్ర శేఖర్ , పుణ్యమంతుల సింహాద్రమ్మ అన్నవరం , పబ్బినీడి పద్మావతి ప్రసాద్ , యాళ్ల పండు , పేకేటి దుర్గా ప్రసాద్ , పేపకాయల వెంకట రమణ సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది, కూటమి గ్రామ కమిటీ అధ్యక్షులు, జనసైనికులు, వీరమహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధనరాజు మరణం వారి కుటుంబానికి తీరని లోటు

**మూల పర్తి శ్రీను**



ఐ. పోలవరం జులై 24( జియస్ బి వార్త) ఐ. పోలవరం ఎదురు ల్లంక ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వి.ధనరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు ఆయనకు ఐ. పోలవరం మాల మహానాడు తరుపున రేవు శ్రీను మూల పర్తి శ్రీను ధనరాజు మరణం పట్ల త్రివ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు వారికి సంతాపాన్ని తెలిపారు బుధవారం నాడు పిఠాపురం లో కార్యం లో కలిసి శ్రద్ధ అంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో మూలపర్తి శ్రీను రేవు శ్రీను కాకర అశోక్ కుమార్ వరసల శ్రీకృష మూర్తి వకపల్లి శంకర బాబు చెల్లి వేణు రవిరాజు గుత్తల స్వామి యానాం పండు నాని తదితరులు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు

## శతావధాన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కాకినాడ సిటీ జూలై 22 జి ఎస్ బి వార్త : అనంత సమైక్య భారతి కాకినాడ భరత శతావధానం జరగడం ఎంతో హర్షణీయమని ఆర్డిఓ సాతులూరి మల్లిబాబు అన్నారు. 22 ఏళ్ల చిరుతప్రాయంలో ఉప్పలధడియం భరత శర్మ ఈ అవధానాన్ని నిర్వహించడం చాలా ఆనందాన్ని కలిగిస్తుందన్నారు 20 సంవత్సరాల వయసులో ఉన్న ఆ నవ యువకుడు ఇప్పటికే 94 అష్టావధానాలు, ఐదు శతావధానాలు చేసి ఇప్పుడు ఆరవ శతావధానాన్ని కాకినాడలో చేయటం ముదావహం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ శతావధానం ప్రత్యేకత ఏమిటంటే, ఎక్కడైతే నూరేండ్ల క్రితం అవధానం మొదలయ్యిందో, తిరుపతి వెంకట కవులు ఎక్కడైతే పిఠాపురం రాజా వారి మామిడి తోటలో ఒక్కొక్క మామిడి చెట్టును ఒక్కొక్క పృచ్ఛకునిగా భావించి, అభ్యాసం చేసారో అక్కడే నెలకొన్న జేఎన్టీయూకే అలుమినై ఆడిటోరియంలో జరగడం ఒక ప్రత్యేకత అని శతావధాన సమన్వయకర్తలు అనంతచ్ఛందస్సు వ్యవస్థాపకులు తోపెల్ల బాలసుబ్రమణ్య శర్మ మరియు సమైక్య భారతి అధ్యక్షులు కొరుప్రోలు గౌరీ నాయుడు చెప్పారు. కాకినాడ ఆర్డిఓ సాతులూరి మల్లి బాబు రాబోయే శని, ఆదివారాలలో అనగా 25, 26 జూలై 2026 జేఎన్టీయూకే అలుమినై ఆడిటోరియంలో జరగబోయే అనంత సమైక్య భారతి కాకినాడ భరత శతావధానము యొక్క ఆహ్వాన పత్రికను పత్రికల వారికి ఆవిష్కరించి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాకినీడి సూర్య భాస్కర్, కాకరపర్తి దుర్గాప్రసాద్, నిట్టల వెంకట సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకోవాలి

యు కొత్తపల్లి జూలై 22(జి ఎస్ బి వార్త ) : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామును పిఠాపురం నియోజకవర్గంలోని మూడుమండలాలు, టౌన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించారు.పార్టీ బలోపేతానికి అందరితో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. పార్టీ కార్యక్రమాలలో భాగంగా రాబోయే స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోకూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం దగ్గర అంశాలపై చర్చించారు యు. కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇన్చార్జ్, రావు అక్షయ్, వెన్న జగదీష్, జ్యోతుల శ్రీనివాసరావు, సిహెచ్ వరలక్ష్మి, తదితరులు తాళ్లూరు రాముని కలిశారు



## కొనసాగుతున్న దస్తావేజు లేఖర్ల పెన్డౌన్ కార్యక్రమం..




కోరుకొండ జూలై 22 (జి ఎస్ బి వార్త) : కోరుకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల పెన్డౌన్ కార్యక్రమం బుధవారం కొనసాగింది. ఈ నెల ఆఖరి వరకు పెన్డౌన్ కార్యక్రమం కొనసాగుతుందని దస్తావేజు లేఖర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పెదపాటి భీమరాజు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రైవేటీకరణను నిరసిస్తూ జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలని కోరుతూ ఈ పెన్డౌన్ కార్యక్రమం సాగుతోంది. ఈ కార్యక్రమంలో అడబాల సూర్యనారాయణమూర్తి, జాజుల చిట్టిబాబు, అనాధాసు శ్రీనివాస్, శ్రీపాద వెంకటేశ్వరరావు, ఏడిద వెంకట సత్య రామకృష్ణ ,మాదే పల్లి వీరభద్రం, వూర సుబ్రహ్మణ్యం, నేతల ధనరాజు, నాగేశ్వరరావు, బలబద్రుని సాయి తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల జనతా ప్రమాద బీమా చెక్కు అందజేసిన డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు



కరప (జీఎస్ బి వార్త) : కాకినాడ రూరల్ నియోజకవర్గం, కరప మండలంలోని కరప డీసీసీ బ్యాంకు పరిధిలో ఉన్న జెడ్. భావవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) సభ్య రైతు మినవల్లి త్రిమూర్తులు 2026 ఆర్థిక సంవత్సరంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం డీసీసీ బ్యాంకు దృష్టికి రావడంతో, ఆయన జనతా ప్రమాద బీమా పథకం కింద చెల్లించిన బీమా ప్రీమియం ఆధారంగా రూ.2 లక్షల బీమా క్లెయిమ్ మంజూరైంది. ఈ సందర్భంగా కాకినాడ డీసీసీ బ్యాంకు కార్యాలయంలో, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు చేతుల మీదుగా మృత రైతు నామినీకి రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికి సహకార బ్యాంకులు అందిస్తున్న బీమా పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం స్వల్ప ప్రీమియంతో ఇలాంటి ప్రమాద బీమా పథకాలు రైతు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తాయని తెలిపారు. చెక్కు అందుకున్న మృత రైతు కుటుంబ సభ్యులు డీసీసీ బ్యాంకు యాజమాన్యానికి, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరప పీఏసీఎస్ అధ్యక్షులు రెడ్డిపల్లి నారాయణరావు, జెడ్. భావవరం పీఏసీఎస్ అధ్యక్షులు పసల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## వేళంగి లో రోటరీ గోల్డ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున్న 700 మంది కి ఉచిత మెగా వైద్య శిబిరం.



కరప (జీఎస్ బి వార్త) : కరప మండలం వేళంగి లో రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరాన్నిభారీ ఎత్తున్న నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వి ఎన్ వి సతీష్ ,క్లబ్ కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి తెలిపారు .ఈ వైద్య శిబిరం రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ క్లబ్బు ఉపాధ్యక్షులు, డాల్ఫిన్ గార్డెన్ రెస్టారెంట్ అధినేత బదిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలో వేలంగి ప్రముఖ వైద్యులు డాక్టర్ బొండా వెంకన్నా రావు (నాయుడు డాక్టర్) వైద్య శిబిరంలో సుమారు 700 మంది కి ప్రముఖ వైద్యులు తో వైద్య సేవలు అందించారు .ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన 19 మంది ప్రముఖ వైద్యులు పాల్గొని రోగులకు వైద్య సలహాలతో పాటు పరీక్షలు నిర్వహించారు. సుమారు 2 లక్ష రూపాయలు పైగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వేలంగి మార్కెట్ సెంటర్ దగ్గర నాయుడు డాక్టర్ హాస్పిటల్ శ్రీనివాస నర్సింగ్ హోమ్ లో ఈ వైద్య శిబిరం నిర్వహించారు .ఈ వైద్య శిబిరాన్ని కాకినాడ, విశాఖపట్నం సరోజినీ దేవి స్కిన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ యరమాటి సత్యనారాయణ ప్రారంభించగా ముఖ్యఅతిథిగా కాకినాడ సుధా యూరాలజీ హాస్పిటల్ అధినేత రోటరీ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి ఎస్ రావు, ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ (ఆర్ కే) రామకృష్ణ, తదితరులు పాల్గొంటున్నారని సమావేశానికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ మేడపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన కార్యదర్శి వడ్డాది ఆదిత్య వైద్య శిబిరశీ లో సేవలాందించారు .ఈ వైద్య శిబిరంలో కాకినాడ రోటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని రోటరీ బ్లడ్ బ్యాంక్ కార్యదర్శి నల్లమిల్లి మాచారెడ్డి నిర్వహించారు.రాజానగరం జిఎస్ఎల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ మామోగ్రఫీ అల్ట్రా సౌండ్ వైద్య పరీక్షలు నిర్వహించారు . కిమ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్డియాలజీ విభాగంలో 2డి ఏకో మరియు ఈసీజీ పరీక్షలు చేశారు. డాక్టర్ సలహా మేరకు 40 సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే ఈ అవసరమైన పరీక్షలు నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ వి ఎస్ రావు (యూరాలజీ), డాక్టర్ బోండా సూర్యరావు (ఆర్థోపెటిక్ ),డాక్టర్ వి ఎన్ వి సతీష్( దంత వైద్యనిపుణులు), డాక్టర్ ఎం పని రమణ భూషణ్ (జనరల్ మెడిసిన్ ),డాక్టర్ సానా ప్రవీణ్ (నెఫ్రాలజిస్ట్), డాక్టర్ సురేస్వర్ (కార్డియాలజిస్ట్), డాక్టర్ డి శేషగిరిరావు (పల్మనాలజిస్ట్), డాక్టర్ రావుల శ్రీరామ్ (కంటి వైద్య నిపుణులు), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ కార్యదర్శి డాక్టర్ సి హెచ్ ఎస్ రామకృష్ణ ,డాక్టర్ సత్య సందీప్ సలాది (మధుమేహ నిపుణులు), డాక్టర్ జ్యోతిర్మయి సలాది( స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు), డాక్టర్ నాగ నితిన్ సలాది (జనరల్ మరియు క్యాన్సర్ సర్జన్), డాక్టర్ సారుస్య సలాది (చిన్నపిల్లల వైద్యనిపుణులు) డాక్టర్ ఆదిత్య ప్రసన్నకుమార్ (గ్యాస్ట్రో ఎంటరాజస్ట్ ),డాక్టర్ వెలగా సత్తిరాజు (ఈ ఎన్ టి విపుణులు), డాక్టర్ ఎం నివేదిత) జనరల్ మెడిసిన్) డాక్టర్ బి సాయి శ్రీకృతి (గైనకాలజిస్ట్) వంటి ప్రముఖ వైద్యులు ఈ వైద్య శిబిరంలో సేవలశీదించారు. డాక్టర్ సతీష్, నల్లమిల్లి మాచారెడ్డి తెలిపారు. ఈ మెగా నిర్వహించడం తో తమకు సంతృప్తి కలిగిందని,ఉచిత వైద్య శిబిరాన్ని వేలంగి లో రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ ఉపాధ్యక్షులు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వాహకులు బదిరెడ్డి వెంకన్న తెలిపారు.

## ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయిలను మరింతమెరుగుపరచాలి

**జిల్లా కలెక్టర్ ఎం ఎస్ హరేందిర ప్రసాద్.**



కాకినాడ,జూలై 22:(జిఎస్ బి వార్త) : వివిధ ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలలో సంతృప్తి స్థాయిలను మెరుగుపరిచి జిల్లాను అగ్ర స్థానంలో నిలిపేలా అధికార యంత్రాంగం అంకితభావం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధీర ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులనుఆదేశించారు. బుధవారం జిల్లాలో నిర్వహిస్తున్న ?అన్నా క్యాంటీన్లు,వివిధ పట్టణాలు నగరాలలో వీధి లైట్లు, వైద్య సేవలు, పీజీఆర్ఎస్ లపై కలెక్టరేట్ నుండి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు జిల్లా కలెక్టర్... ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవల ద్వారా ?ప్రజల సంతృప్తి స్థాయి లను మరింత మెరుగుపర చాలని ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం, సంతృప్తి కలిగించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలనే సదుద్దేశంతో ప్రారంభించిన అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని,పరిసరాల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు సేవలలో ఎక్కడా ఎటు వంటి ఫిర్యాదులకు తావు లేకుండా నిర్వహణ పక్కా గా ఉండాలన్నారు? ఆసుపత్రులలో వైద్య సేవలు: ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందాలి. మందుల కొరత లేకుండా చూడటంతో పాటు,వైద్యులు,సిబ్బం ది సమయపాలన పాటించి రోగుల పట్ల సేవాభావంతో మెలగాలన్నారు.? వీధి లైట్ల నిర్వహణ పై సమీక్షిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఏ ఒక్క వీధీ చీకటిగాఉండకూడదన్నారుపని చేయని వీధి లైట్లను వెంటనే మరమ్మతులు చేయించి లేదా కొత్తవి ఏర్పాటు చేసి,వంద శాతం వీధి దీపాలు వెలిగేలా పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయాలకు సంబంధించిన ప్రసాదం తాజాగా రుచిగా అందించడం, పరిశుభ్రత పాటిస్తూ భక్తుల ఆదరాభిమానాలను పొందాలన్నారు.. భూముల రీ-సర్వే ప్రక్రియను అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని భవిష్యత్తులో వివాదాలకు తావులే కుండా రికార్డులను పక్కాగా నవీకరించాలన్నారు. రోడ్ల పరిస్థితిపై సమీక్షిస్తూ రోడ్ల మర మ్మత్తు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుంచి స్వీకరి స్తున్న అర్జీలను నిర్ణీత గడువు లోపు, నాణ్యతా ప్రమాణాల తో పరిష్కరిం చాలన్నారు. కేవలం అర్జీని మూసి వేయడం క్లోజ్ చేయడం కాకుండా,ఫిర్యాదుదారునికి పూర్తి స్థాయి సంతృప్తి కలిగేలా వాస్తవిక పరిష్కారం చూపాలన్నారు. గ్యాస్ డోర్ డెలివరీ సమయం లో వినియోగ దారుల నుండి డెలివరీ వ్యక్తులు అదనంగా డబ్బులు వసూలు చేయ రాదని స్పష్టం చేశారు ... ప్రాధాన్యత అంశాలలో ప్రతి వారం ప్రగతిని సమీక్షిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఏ శాఖలోనైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. క్షేత్రస్థాయి పరిశీలనలు ముమ్మరం చేసి, ప్రజల సంతృప్తి సూచికలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి ప్రతి అధికారి బాధ్యతా యుతం గా వ్యవహరించాలని కలెక్టర్ ఎం.ఎస్. హరేందిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ అధికారి బ్రహ్మ తేజ సర్వే మున్సిపల్ అధి కారులు పలువురు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కు ఆర్థిక ప్రయోజనం,సామాన్యుల బడ్జెట్ భారం తగ్గింపే "మినీ మార్ట్" లక్ష్యం

**జిల్లా జాయింట్ కలెక్టర్**



కాకినాడ జూలై 22: (జిఎస్ బి వార్త) : చౌక ధరల రేషన్ షాపు లకు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న "మినీ మార్ట్" (మీ మార్ట్) వ్యవస్థ వల్ల అటు రేషన్ డీలర్లకు ఆర్థిక భద్రత చేకూరడంతో పాటు, సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్ భారం గణనీయం గా తగ్గనుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వివేకానంద హాల్లో జిల్లా పౌరసరఫరాల అధికారిణి లక్ష్మీ ప్రసన్న, సి.ఎస్.డి.టి లతో మినీ మార్ట్ల ఏర్పాటు, నిర్వ హణ విధి విధానాలపై జాయింట్ కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ... బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకు 250 రకాల నిత్యావసరాలు మినీ మార్టులద్వారావిక్రయించేందుకు ?ఆసక్తి గల డీలర్ల జాబితాలు సమర్పించాలని అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆదేశించారు.. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యం లో సామాన్య ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను తక్కువ ధరకు ఒకే చోట అందించాలనే సదుద్దేశ్యం తో చౌక ధరల దుకాణాలకు అనుబంధంగా ఈ "మినీ మార్ట్"లు మీ మార్ట్ లని నామకరణం చేసి ఏర్పాటు చేయడంజరుగుతోందన్నారు. కార్పొరేట్ రిటైల్ సంస్థ లకు దీటుగా నాణ్యమైన సరుకులను ప్రజలకు అందు బాటులోకి తేవడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం అన్నారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మాత్యు లు నాదెండ్ల మనోహర్ ఇటీవల గుంటూరు జిల్లాలో రాష్ట్రంలోనే మొట్ట మొదటి 'మీమార్ట్'నుప్రారంభించారని,ఈ ప్రక్రియ అత్యంత విజయవంతమైందని జాయింట్ కలెక్టర్ గుర్తు చేశారు. డీలర్లకు ఆర్థిక భరోసా,ముందస్తు పెట్టుబడి సమకూర్చడం జరుగుతుం దన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లకు అదనపు ఆదాయ వనరు ను సృష్టించి,ఆర్థిక భద్రత కల్పించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. ఫ్రాంటి యర్ వారికి ఇండెంట్ పెడితే, ముందస్తుగా రూ. 1 లక్ష వరకు విలువైన సరుకులనుఅందిస్తారన్నారు. ఈ లక్ష రూపాయల ముందస్తు పెట్టుబడిని ప్రభుత్వ సహ కారం తో పొంది,విక్రయాల అనంతరం డీలర్లు తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు.?

250కి పైగా సరుకులు – తక్కువ ధరలు: జాతీయ సహకార వినియోగ దారుల సమాఖ్య భాగస్వామ్యంతో,ఫ్రాంటియర్ మార్కెట్ సప్లై చైన్ ద్వారా ఈ మార్ట్లను నిర్వహిస్తున్నారన్నారు. కేవలం రేషన్ బియ్యమే కాకుండా గోధుమ పిండి, పంచదార, చిరుధాన్యాలు, వంట నూనెలు తదితర 250కి పైగా రోజువారీ నిత్యావసర వస్తువులు ఇక్కడ లభిస్తాయన్నారు. బహిరంగ మార్కెట్ ధరల కంటే సగటు న రూ. 3 నుంచి రూ. 5 వరకు తక్కువ ధరకు నాణ్యమైన సరుకులు వినియోగదారులకు అందుబాటులోఉంటాయన్నారు. స్థానిక డిమాండ్ను బట్టి డీలర్లు తమకు అవసరమైన సరుకులను ఆర్డర్ చేసుకుని విక్రయించు కునే వెసులుబాటు కల్పించ బడిందన్నారు. మినీ మార్ట్ల ఏర్పాటు పట్ల ఆసక్తి ఉన్న రేషన్ డీలర్ల జాబితాలను తక్షణమే రూపొందించి సమర్పించాలని సంబంధిత సి.ఎస్.డి.టి లను జేసి ఆదేశించారు. ఈ కార్య క్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, సి.ఎస్.డి.టి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.